కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 06, నవంబర్ 2026 — 16 పేజీలు

చతుర్వేద పరీక్షల్లో ఆత్మకూర్ విద్యార్థి ప్రతిభ



16లో..



2లో

సతిది పదవి.. పతిది పెత్తనం

మహిళా రిజర్వేషన్ల అసలు లక్ష్యం నెరవేరుతోందా..?
పేరుకే సర్పంచులు.. పెత్తనం మాత్రం భర్తలదే!
అధికారిక కార్యక్రమాలు, సమావేశాల్లోనూ వారిదే హవా
ప్రజా సమస్యలపై నిర్ణయాలూ వారి కనుసన్నల్లోనేనా..?

కాల్వ శ్రీరాంపూర్, ప్రభాతవార్త: మహిళలకు పదవి వచ్చింది.. కానీ అధికారం వచ్చిందా?, ఎన్నికల్లో గెలిచింది భార్య.. గ్రామంలో చక్రం తిప్పేది భర్త !, ప్రజలు ఎన్నుకున్నది మహిళా ప్రజాప్రతినిధిని.. కానీ అధికారుల వద్దకు వెళ్లేది, సమావేశాల్లో కూర్చునేది, అభివృద్ధి పనులపై మాట్లాడేది మాత్రం ఆమె భర్తే! మహిళలకు రాజకీయాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించి, వారిని పాలనా వ్యవస్థలో భాగస్వాములను చేయాలనే ఉద్దేశంతో కల్పించిన రిజర్వేషన్లు కొన్ని చోట్ల 'పదవి మహిళది.. పెత్తనం పురుషుడిది' అన్న చందంగా మారుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్థానిక సంస్థల్లో మహిళలకు రాజ్యాంగబద్ధంగా కల్పించిన అవకాశాన్ని వారి కుటుంబ సభ్యులు తమ ఆధిపత్యానికి వేదికగా మార్చుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

రిజర్వేషన్ వచ్చింది.. అధికారం ఎవరికి?

మహిళలు రాజకీయాల్లోకి రావాలి.. ప్రజా సమస్యలపై స్వయంగా స్పందించాలి.. గ్రామాభివృద్ధికి సంబంధించిన నిర్ణయాల్లో కీలక పాత్ర పోషించాలి.. అధికారులతో సమన్వయం చేసుకోవాలి.. ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాలి.. ఇదే స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్ల ప్రధాన ఉద్దేశం. మహిళలు ఇంటి గడప దాటి ప్రజాజీవితంలోకి వచ్చి నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలన్నదే దీని వెనుక ఉన్న ఆలోచన. అయితే క్షేత్రస్థాయిలో కొన్ని చోట్ల పరిస్థితులు ఇందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. మహిళా సర్పంచ్‌గా ఎన్నికైనప్పటికీ.. ఆమె స్థానంలో భర్తే అన్నీ తానై వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

ప్రభుత్వ వైద్య సేవలపై గర్భిణులకు నమ్మకం కల్పించాలి



16లో

కలెక్టర్ కోయ శ్రీ హర్ష .. ప్రసవాల పెంపునకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల శాతాన్ని 70కి పెంచేలా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయా లని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో 50 శాతం ప్రసవాలు జరుగుతున్నాయని, ఈ సంఖ్యను పెంచేందుకు గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉన్న సదుపాయాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సంబంధిత వైద్యాధి కారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ..

ఆరు నెలలుగా గోడు పట్టించుకోరా?..

- అక్రమ ఇంటి నంబరు రద్దు చేయాలి..
- మున్సిపల్ కార్యాలయం ఎదుట బాధితుల ధర్నా..
- పశువుల షెడ్డుకు ఇంటి నంబరు ఎలా ఇచ్చారు?..
- లీగల్ ఒపీనియన్ వచ్చాక చర్యలు : కమిషనర్



2లో

సుల్తానాబాద్, ప్రభాతవార్త: తమకు చెందిన భూమిని అక్రమంగా కబ్జా చేసి, పశువుల షెడ్డుకు ఇంటి నంబరు కేటాయించడంపై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు నెలలుగా మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ గురువారం సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయం ఎదుట ప్లకార్డులతో ధర్నా నిర్వహించారు. అక్రమంగా కేటాయించిన ఇంటి నంబరును వెంటనే రద్దు చేసి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని..

సతిది పదవి.. పతిది పెత్తనం

మొదటిపేజీ తరువాయి

పదవి భార్యది.. సమావేశం భర్తది!

గ్రామంలో అధికారిక కార్యక్రమం ఉన్నా.. ప్రభుత్వ అధికారులు వస్తున్నా.. అభివృద్ధి పనులపై చర్చ జరిగినా.. గ్రామసభ నిర్వహించినా.. ముందువరుసలో కనిపించేది మహిళా సర్పంచ్ కాకుండా ఆమె భర్తేనని స్థానికులు చెబుతున్నారు. అధికారులతో మాట్లాడటం నుంచి పనులపై సూచనలు ఇవ్వడం వరకు అన్నింటిలోనూ భర్తలే చురుగ్గా పాల్గొంటున్నారనే విమర్శలు ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో ప్రజలతో మాట్లాడటం, అధికారులకు వినతిపత్రాలు అందించడం, గ్రామ సమస్యలను వివరించడం వంటి వ్యవహారాల్లోనూ మహిళా ప్రజాప్రతినిధుల కంటే వారి భర్తలే ముందుండటం చర్చనీయాంశంగా మారుతోంది.

ప్రజలకూ మారిన చిరునామా!

గ్రామంలో డ్రైనేజీ సమస్య.. తాగునీటి ఇబ్బంది.. రహదారి సమస్య.. వీధిదీపాలు పనిచేయకపోవడం.. పారిశుద్ధ్య లోపాలు.. అభివృద్ధి పనుల్లో జాప్యం.. ఇలా ఏ సమస్య వచ్చినా ప్రజలు తమ సమస్యను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లాల్సి ఉంటుంది. కానీ కొన్ని గ్రామాల్లో పరిస్థితి మరోలా ఉందని చెబుతున్నారు. 'సర్పంచ్ ఎక్కడున్నారు?' అంటే 'ఆమె భర్తను కలవండి' అనే సమాధానం వస్తోందని స్థానికులు అంటున్నారు. దీంతో ప్రజాప్రతినిధిగా ఎన్నికైన మహిళకు బదులుగా ఆమె భర్తే గ్రామంలో ప్రత్యామ్నాయ అధికార కేంద్రంగా మారుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

అధికారుల ముందూ అదే తీరు

అధికారిక సమావేశాలు, మండలస్థాయి సమీక్షలు, ప్రభుత్వ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల పరిశీలన.. ఇలా ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం అవసరమైన సందర్భాల్లోనూ కొందరు మహిళా సర్పంచుల భర్తలు ముందుండటం చర్చకు దారితీస్తోంది. అధికారులతో సమీక్షలు జరపడం, పనుల వివరాలు తెలుసుకోవడం, కాంట్రాక్టర్లతో మాట్లాడటం, గ్రామానికి కావాల్సిన పనులపై ప్రతిపాదనలు చేయడం వంటి అంశాల్లో భర్తల జోక్యం ఎక్కువగా ఉంటోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధి ఎవరు? నిర్ణయాలు తీసుకుంటున్నది ఎవరు? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

'సర్పంచ్ భర్త'గా మరో అధికార కేంద్రం!

మహిళా ప్రజాప్రతినిధుల వెనుక కుటుంబ సభ్యుల సహకారం ఉండటం తప్పు కాదు. కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన మహిళలకు పరిపాలనా అంశాల్లో భర్తలు లేదా కుటుంబ సభ్యులు సూచనలు ఇవ్వడం సహజమే. కానీ ఆ సహకారం క్రమంగా అధికార జోక్యంగా మారితేనే అసలు సమస్య. మహిళా ప్రతినిధి తరఫున ప్రతిదీ భర్తే మాట్లాడటం, అధికారులతో ఆమెకు బదులుగా ఆయనే సంప్రదింపులు జరపడం, గ్రామంలో నిర్ణయాలను ఆయనే తీసుకోవడం వంటి పరిస్థితులు ఏర్పడితే రిజర్వేషన్ల అసలు లక్ష్యమే దెబ్బతింటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

పేరుకే మహిళా నాయకత్వమా?

స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా వారికి పదవులు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం కాదు. ఆ పదవుల ద్వారా మహిళలు నిర్ణయాధికారాన్ని పొందాలి. ప్రజా సమస్యలపై అవగాహన పెంచుకోవాలి. అధికారులతో నేరుగా మాట్లాడాలి. గ్రామ అవసరాలను గుర్తించి ప్రాధాన్య క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలి. ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. కానీ మహిళా ప్రతినిధి కేవలం సంతకాలకే పరిమితమై.. మిగతా వ్యవహారాలన్నీ భర్త చూసుకుంటే అది మహిళా సాధికారత కాదు.. మహిళా పదవిని పరోక్షంగా పురుషాధిపత్యానికి అప్పగించినట్టే అవుతుందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

చట్టం ఉద్దేశం ఒకటి.. ఆచరణ మరోటి

మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంలో రిజర్వేషన్లు కీలక పాత్ర పోషించాయి. గ్రామస్థాయి నుంచి రాజకీయాల్లోకి మహిళల ప్రవేశానికి ఇవి బాటలు వేశాయి. ఎన్నో మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సమర్థవంతమైన ప్రజాప్రతినిధులుగా ఎదిగారు. అధికార యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ గ్రామాలను అభివృద్ధి చేసిన ఉదాహరణలూ ఉన్నాయి. అయితే కొన్నిచోట్ల కనిపిస్తున్న 'భర్త పెత్తనం' సంస్కృతి మాత్రం మహిళా రిజర్వేషన్లపై ప్రశ్నలు రేకెత్తిస్తోంది.

సంతకం మాత్రమే కాదు..

నిర్ణయాధికారమూ కావాలి

మహిళా సర్పంచ్ సంతకం చేస్తే చాలు.. మిగతా వ్యవహారాలన్నీ భర్త చూసుకుంటాడనే ధోరణి మారాల్సిన అవసరం ఉంది. మహిళా ప్రజాప్రతినిధులకు పాలనా వ్యవస్థపై శిక్షణ ఇవ్వాలి. గ్రామసభలు, అధికారిక సమావేశాలు, అభివృద్ధి పనుల సమీక్షల్లో వారే ముందుండేలా అధికారులు ప్రోత్సహించాలి. ప్రజలు కూడా తమ సమస్యలను నేరుగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లే పరిస్థితి ఉండాలి. మహిళలకు పదవి ఇవ్వడం మొదటి అడుగు మాత్రమే. ఆ పదవిని నిర్వహించే స్వేచ్ఛ, నిర్ణయం తీసుకునే హక్కు, ప్రజల ముందు నిలబడే అవకాశం కల్పించినప్పుడే మహిళా సాధికారతకు అసలు అర్థం ఉంటుంది. లేదంటే రిజర్వేషన్ పేరుతో పదవి మహిళది.. అధికారం మాత్రం భర్తది అన్న పరిస్థితి కొనసాగుతూనే ఉంటుంది.

మహిళల కోసం కేటాయించిన పదవులు.. మహిళలే నిర్వహించాలి. ప్రజలు ఎన్నుకున్నది సతిని అయితే.. పాలనలోనూ ఆమెదే మాట ఉండాలి. అప్పుడే మహిళా రిజర్వేషన్ల అసలు లక్ష్యం నెరవేరినట్టవుతుంది.



ఆరు నెలలుగా గోడు పట్టించుకోరా?..

మొదటిపేజీ తరువాయి

కోరారు.పట్టణంలోని పూసాల రోడ్డుకు చెందిన గరిగె శోభారాణి శ్రీనివాస్, గరిగె తిరుమల, సాహిత్ సౌమ్య, గాజుల పోచం సరోజన, గరిగె సృజన్ తదితరులు తెలిపిన వివరాల ప్రకారం.. తమ మామగారు గరిగె మధురయ్య సర్వే నంబర్ 948లో 33 గుంటల భూమిని కొనుగోలు చేసి, గతంలో పశువుల కొట్టంగా వినియోగించేవారని తెలిపారు. అయితే 2007లో పట్టణానికి చెందిన రెండో వార్డు కౌన్సిలర్ గాజుల రాజమల్లు, దొడ్ల శ్రీనివాస్ పేరుతో 12 గుంటల భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించారని ఆరోపించారు. దీనిపై 2012లో కోర్టును ఆశ్రయించగా 2014లో తీర్పు తమకు అనుకూలంగా వచ్చిందని పేర్కొన్నారు. అయినప్పటికీ 2021లో గాజుల రాజమల్లు నకిలీ పత్రాలు సృష్టించి తమ పశువుల షెడ్డుకు మున్సిపల్ కార్యాలయం నుంచి ఇంటి నంబరు పొందారని బాధితులు ఆరోపించారు. అంతేకాకుండా గాజుల రాజమల్లు సతీమణి గాజుల రాజ్యలక్ష్మి మున్సిపల్ చైర్మన్‌గా ఉన్న సమయంలో తమ కుమారుడు గాజుల హరీష్ పేరుపై మరో నాలుగు గుంటల భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ఆరు నెలల క్రితమే మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసి, అక్రమ ఇంటి నంబరును రద్దు చేయాలని దరఖాస్తు చేసినా అధికారులు స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ప్లకార్డులు ప్రదర్శిస్తూ ధర్నాకు దిగారు. తమ భూమికి సంబంధించిన వివాదాన్ని పరిష్కరించాలని, పశువుల షెడ్డుకు కేటాయించిన ఇంటి నంబరును రద్దు చేయాలని నినాదాలు చేశారు. ఆరు నెలలుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని విచారణ జరిపించాలని కోరారు.

లీగల్ ఒపీనియన్ వచ్చాక చర్యలు

బాధితుల ఆందోళన నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ టి.రమేష్ ధర్నా స్థలానికి చేరుకుని వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా అక్రమ ఇంటి నంబరు వ్యవహారంపై వివరణ కోరగా, ఈ అంశానికి సంబంధించి లీగల్ ఒపీనియన్ రావాల్సి ఉందని తెలిపారు. న్యాయ సలహా అందిన తర్వాత నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తాను కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టకముందే ఈ వ్యవహారం జరిగిందని పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని బాధితులు డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

తరతరాల వృత్తికి ముప్పు తాటి వనం పరిరక్షణకు వినతి

80 ఏళ్లుగా ఉన్న తాటి, ఈత చెట్ల తొలగింపుపై గౌడ సంఘం ఫిర్యాదు

50 కుటుంబాల జీవనాధారాన్ని కాపాడాలి

చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సూపరింటెండెంట్ హామీ

కరీంనగర్, ప్రభాతవార్త :

తరతరాలుగా గీత వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న గౌడ కుటుంబాల ఉపాధికి ముప్పు ఏర్పడింది. కొత్తపల్లి మండలం ఖాజీపూర్ గ్రామంలోని ప్రభుత్వ భూమిలో ఉన్న తాటి, ఈత చెట్లను కొందరు వ్యక్తులు తొలగిస్తున్నారంటూ గౌడ సంఘం నాయకులు ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. సుమారు 80 ఏళ్లుగా ఉన్న తాటి వనాన్ని కాపాడి, తమ జీవనాధారాన్ని పరిరక్షి ంచాలని కోరారు.50 కుటుంబాలకు ఇదే ఆధారంఖాజీపూర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 216, 132, 133లోని భూములు ఎస్ఆర్ఎస్పీ ముంపు కారణంగా ప్రభుత్వం సేకరించినవని సంఘం నాయకులు తెలిపారు. ఈ భూముల్లో దాదాపు 80 ఏళ్లుగా తాటి, ఈత చెట్లు ఉన్నాయని, వాటిపై ఆధారపడి 50 గౌడ కుటుంబాలు గీత వృత్తిని కొనసాగిస్తున్నాయని వివరించారు. గతంలో ఎక్సైజ్ శాఖ ఆదేశాల మేరకు చెట్లకు నంబరింగ్ కూడా చేసినట్లు పేర్కొన్నారు.చెట్ల తొలగింపుపై ఆందోళనప్రస్తుతం కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూమిని దున్నడంతో పాటు అందులోని తాటి, ఈత చెట్లను తొలగిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.



ఇదే పరిస్థితి కొనసాగితే గౌడ కుటుంబాలు తమ సంప్రదాయ వృత్తికి దూరమయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. చెట్ల తొలగింపును అడ్డుకుని, తాటి వనాన్ని పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.విచారణ జరిపి చర్యలు తీసుకుంటాంతెలంగాణ గౌడ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు పురుషోత్తం సుగుణాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఖాజీపూర్ గౌడ సంఘం నాయకులు కరీంనగర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన సూపరింటెండెంట్ సమస్యపై విచారణ జరిపి వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖాజీపూర్ గౌడ సంఘం అధ్యక్షుడు పురుషోత్తం శ్రీనివాస్, పంజాల రమేష్, కొడగోని శ్రీనివాస్, పురుషోత్తం ఆంజనేయులు, పురుషోత్తం ఏసు, పులి శ్రీను, పురుషోత్తం సత్తయ్య, వెంగళ వంశీ, కొడగోని పరశురాం, వెంగళ తిరుపతి పాల్గొన్నారు.

మృతి చెందిన వేముల లక్ష్మణ్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన టీయుఎఫ్ నాయకులు

..జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన వేముల లక్ష్మణ్ గౌడ్ ఆత్మహత్య చేసుకుని మృతిచెందగా మృతుని కుటుంబాన్ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టీ యు ఎఫ్) నాయకులు పరామర్శించారు. లక్ష్మణ్ గౌడ్ తండ్రి మల్లయ్య గౌడ్‌ను కలిసి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. లక్ష్మణ్ గౌడ్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేస్తూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా టీ యు ఎఫ్ రాష్ట్ర సెక్రటరీ జనరల్, జిల్లా అధ్యక్షుడు ఎక్కటి సంజీవరెడ్డి మాట్లాడుతూ.. వేముల లక్ష్మణ్ గౌడ్ మృతి ఆ కుటుంబానికి తీరని లోటని, కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉండాల్సిన వ్యక్తిని కోల్పోవడం ఎంతో బాధాకరమని అన్నారు. ఆయన మృతితో కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న వేదనను మాటల్లో వర్ణించలేమని ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష్మణ్ గౌడ్ 2006 నుండి తెలంగాణ సాధన కొరకు అలుపెరుగని పోరాటం చేశారనీ అలాంటి వ్యక్తి ఇలా ఆత్మ హత్య చేసుకోవడం బాధాకరం అని ఇలాంటి విషాద సమయంలో బాధిత కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1200 మంది అమరవీరులు చేసిన ప్రాణత్యాగాల ఫలితంగా ఏర్పడిన ప్రత్యేక తెలంగాణలో ఉద్యమకారులకు ఆశించిన గుర్తింపు, గౌరవం లభించకపోవడం బాధాకరమని సంజీవరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్యామల, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రజినీకాంత్ రాష్ట్ర నాయకులు జోగు అంజన్న దయానంద్ జిల్లా అధ్యక్షుడు రాజు హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆరే రమేష్ రెడ్డి జమ్మికుంట టౌన్ అధ్యక్షులు మద్దూరి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు

వర్షానికి ధాన్యం తడవకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలి..

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా.

కరీంనగర్, ప్రతినిధి :

వానాకాలం ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన డబ్బులు రైతుల ఖాతాల్లో ఎప్పటికప్పుడు జమయ్యేలా చూడాలని సూచించారు.గురువారం కరీంనగర్ ఐడీఓసీలో పౌరసరఫరాల అధికారులు, రైస్ మిల్లర్లతో ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల నిర్వహణ, ధాన్యం తరలింపు, రైతులకు చెల్లింపులు తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు...రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళిక..ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. రైస్ మిల్లర్లు కూడా కొనుగోళ్ల ప్రక్రియలో అధికారులకు, రైతులకు పూర్తి సహకారం అందించాలని సూచించారు... వర్షం నుంచి ధాన్యాన్ని కాపాడాలి..కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. వర్షాలకు ధాన్యం తడవకుండా టార్పాలిన్లు, అవసరమైన ఇతర వసతులను ముందుగానే సమకూర్చుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లలో ఎక్కడా చిన్న ఇబ్బంది కూడా తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.కటింగ్ పేరిట రైతులకు ఎలాంటి ఇబ్బందులు సృష్టించవద్దని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ రజనీకాంత్, రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు సుధాకర్ రావుతో పాటు పలువురు అధికారులు, రైస్ మిల్లర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

పెద్దపల్లి రియల్ ఎస్టేట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ అబ్దుల్ రహమాన్

అధికారుల నిర్లక్ష్యంపై అసంతృప్తి.. విచారణకు డిమాండ్

పెద్దపల్లి, ప్రభాతవార్త: భూ రిజిస్ట్రేషన్లు, నాలా కన్వర్షన్లు, లేఅవుట్ల అనుమతుల ప్రక్రియలో నిబంధనలు ఉల్లంఘించినట్లు ఆరోపణలు ఉన్నందున పెద్దపల్లి, మంథని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల వ్యవహారాలపై ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు చేపట్టాలని పెద్దపల్లి రియల్ ఎస్టేట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ అబ్దుల్ రహమాన్ డిమాండ్ చేశారు. గురువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024 నవంబర్‌లోనే ఈ కార్యాలయాల పరిధిలో జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్లపై ఆధారాలతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. సెక్షన్ 172/16తో పాటు ఇతర నిబంధనలను ఉల్లంఘించారని ఆరోపించారు. నాలా కన్వర్షన్ తర్వాత జీపీఐ ప్రక్రియ, భూముల విభజన, లేఅవుట్ల అనుమతుల సమయంలో నిబంధనలు పాటించకపోవడంతో ప్రభుత్వానికి రావాల్సిన స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు నష్టపోయాయని, లేఅవుట్లలో కేటాయించాల్సిన 10 శాతం ఓపెన్ స్పేస్ విషయంలోనూ అక్రమాలు జరిగాయని పేర్కొన్నారు. మంథని కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉన్న బాకం ఓం ప్రకాష్‌కు ఇన్‌చార్జ్ సబ్‌రిజిస్ట్రార్ బాధ్యతలు అప్పగించడాన్ని ప్రశ్నించారు. సర్వీస్ నిబంధనల ప్రకారం అలాంటి బాధ్యతలు అప్పగించడం సమంజసమేనా అని నిలదీశారు. ఈ ఫిర్యాదులపై డి.ఆర్., డి.ఐ.జి., ఐ.జి., రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పలుమార్లు లేఖలు, రిమైండర్లు పంపినట్లు తెలిపారు. 2024 నుంచి 2025 మధ్య సుమారు 26 లేఖలు రాసినా ఇప్పటివరకు సమగ్ర విచారణ జరగలేదని, బాధ్యులపై కేసులు నమోదు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారికి సుల్తానాబాద్‌లో డిప్యూటేషన్ ఇవ్వడంపై అనుమానాలు వ్యక్తం చేశారు. విచారణ పూర్తయ్యేంతవరకు సంబంధిత అధికారులు పెద్దపల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి తిరిగి



రాకుండా చూడాలని కోరారు. వారు తిరిగి వస్తే కార్యాలయ రికార్డులు, కీలక డేటాలో మార్పులు చేసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. 2019 నుంచి జరిగిన భూ లావాదేవీలు, నాలా కన్వర్షన్లు, లేఅవుట్ల అనుమతులపై ప్రత్యేక విచారణ కమిషన్ లేదా అడ్వకేట్ కమిషన్‌ను ఏర్పాటు చేసి నిష్పక్షపాత దర్యాప్తు జరపాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగులపై విచారణ పూర్తయ్యే వరకు తగిన చర్యలు తీసుకోవాలని, అక్రమాలు రుజువైతే బాధ్యులకు చట్టప్రకారం శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఖజానాకు, ప్రజా సంపదకు జరిగిన నష్టాన్ని వెలుగులోకి తీసుకురావాలనే ఉద్దేశంతోనే ఈ అంశాన్ని నిరంతరం అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నానని చెప్పారు. ఆర్థిక పరిస్థితి అనుకూలించక హైకోర్టులో న్యాయపోరాటం చేయలేకపోతున్నప్పటికీ తన ప్రయత్నాన్ని కొనసాగిస్తున్నానని మొహమ్మద్ అబ్దుల్ రహమాన్ తెలిపారు.

24 గంటల్లోనే చైన్ స్నాచింగ్ కేసు ఛేద..

ముగ్గురు నిందితుల అరెస్ట్.. ..

పోలీసు బృందానికి జిల్లా ఎస్పీ అభినందనలు

కొడిమ్యాల, ప్రభాతవార్త: ఇటీవల కొడిమ్యాల మండలం సూరంపేట గ్రామంలో మహిళ మెడలో నుంచి బంగారు పుస్తెలతాడును అపహరించి పరారైన ముగ్గురు నిందితులను కేవలం 24 గంటల్లోనే గుర్తించి అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులను, సిబ్బందిని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. వేగవంతమైన దర్యాప్తు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, క్షేత్రస్థాయిలో సమాచార సేకరణతో కేసును త్వరితగతిన ఛేదించిన పోలీసు బృందానికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మల్యాల సీఐ రాజ్ కుమార్, కొడిమ్యాల ఎస్ఐ నరేష్, ఐడీ పార్టీ కానిస్టేబుళ్లు రాజేందర్, అంజనేయులు, విక్రాంత్‌లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి నగదు బహుమతులు అందజేశారు. విధి నిర్వహణలో చూపిన చొరవ, అంకితభావాన్ని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరం జరిగిన వెంటనే స్పందించి ఎలాంటి జాప్యం లేకుండా దర్యాప్తు చేపట్టడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు పోలీసు బృందాల మధ్య సమన్వయం ఉండటం వల్లే 24 గంటల్లో కేసును ఛేదించడం సాధ్యమైందన్నారు. మహిళ మెడలో నుంచి బంగారు పుస్తెలతాడును లాక్కొని పరారైన నిందితులను చైన్ అరెస్ట్ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. మహిళలపై జరిగే నేరాలు, చైన్ స్నాచింగ్ వంటి ఘటనల పట్ల పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నేరం జరిగిన వెంటనే స్పందించి నిందితులను పట్టుకోవడం ద్వారా బాధితులకు త్వరితగతిన న్యాయం అందడమే కాకుండా ప్రజల్లో పోలీసు శాఖపై విశ్వాసం పెరుగుతుందని తెలిపారు. విధి నిర్వహణలో వేగం, సమయస్ఫూర్తి, అంకితభావం, సమన్వయం ఎంతో కీలకమని, ప్రతిభ కనబరిచే పోలీసు అధికారులు, సిబ్బందిని శాఖాపరంగా ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని స్పష్టం చేశారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేర నియంత్రణకు కృషి చేయాలని పోలీసు బృందానికి సూచించారు.





ముస్లింల విద్యా ప్రమాణాలను మెరుగు పరిచేందుకు ఎంఐఎం కృషి

సాలారే మిల్లత్ ఆల్ ఇన్ వన్ గైడ్స్ పంపిణీలో నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్రంలో ముస్లింల విద్యా ప్రమాణాలు పెంచేందుకు ఎంఐఎం పార్టీ విశేషంగా కృషి చేస్తుందని నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం జగిత్యాల పట్టణంలో రూబీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన సాలారే మిల్లత్ ఆల్ ఇన్ వన్ 2026 గైడ్స్ ను జగిత్యాల పట్టణ ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలల్లో పద వతరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ మాట్లాడుతూ.. విద్యార్థులందరూ ముఖ్యంగా బాల, బాలికలు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, జీవితంలో పదవ తరగతి వార్షిక పరీక్ష కీలకమని, ఈ పరీక్షలో ఉత్తీర్ణులు అవ్వడానికి సాలారే మిల్లత్ గైడ్ దోహదపడుతుందని అన్నారు. మాజీ ఎంపీ దివంగత సుల్తాన్ సలావుద్దీన్ ఓవైసీ భవిష్యత్ తరాలకు ఉన్నత విద్యను అందించాలనే సంకల్పంతో గత 25 సంవత్సరాల క్రితం ఆల్ ఇన్ వన్ గైడ్లను ఎంఐఎం పార్టీ తరఫున ఉచితంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందజేస్తున్నట్లు, సాలారే మిల్లత్ తర్వాత, తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, శాసనసభ పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీలు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో ఉర్దూను బ్రతికించడం కోసం ఉర్దూ మీడియం పాఠశాలల విద్యా ప్రమాణాలు పెంచడం కోసం, ముస్లింల విద్య అభివృద్ధి కోసం అమోఘమైనటువంటి కృషి చేస్తున్నట్లు తెలిపారు. తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, శాసనసభ పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీల సారథ్యంలో.. హైదరాబాద్ నగరవ్యాప్తంగా పేద ముస్లింల పిల్లలకు బాసటగా నిలవాలని సంకల్పంతో కార్పొరేట్ స్థాయిలో 20 పాఠశాలలను స్థాపించి, 20 వేల మంది విద్యార్థులకు ప్రతి ఏటా విద్యను ఉచితంగా అందిస్తున్నటువంటి ఘనత వీరికి దక్కుతుందన్నారు. ముస్లిం యువత చెడు వ్యసనాలను మాని ఉన్నతమైనటువంటి చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి రాజకీయాల్లో రాణించాలని తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ పిలుపునిచ్చారని గుర్తుచేశారు. సాలరే మిల్లత్ గైడ్స్ ను దివంగత సుల్తాన్ సలావుద్దీన్ నాడు భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా ఈవిద్యా ప్రణాళికను తయారు చేశారని ఆయన గొప్ప సంకల్పంతో నేడు ముస్లింలు క్రీడల్లో, ఉన్నత విద్యలో, సివిల్స్ ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, గ్రూప్1 వంటి ఉద్యోగాల్లో, డాక్టర్లుగా, ఇంజనీర్లుగా , ఇటు రాజకీయాల్లో రాణిస్తున్నారని చెప్పారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఖాజా లియాఖాత్ అలీ మొహసీన్, జమాతే ఇస్లామీ జిల్లా అధ్యక్షుడు షోయబ్ ఉల్ హఖ్, ,పార్టీ పట్టణ అధ్యక్షుడు సుమేర్ అలీ, కౌన్సిలర్ రజియుద్దీన్, కౌన్సిలర్ ఆయుబ్ ఖాన్, నాయకులు, నౌమాన్, వహీద్, జిల్లా ఉపాధ్యక్షుడు బాసిత్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేరాలు-ఘోరాలు

గంజాయి కేసులో

నిందితుడికి జైలు 3 ఏళ్ల శిక్ష..

రూ.10 వేల ఫైన్ జరిమానానిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన వారికి రామగుండం సీపీ అభినందనలు

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి పట్టణంలో 2 కిలోల గంజాయితో పట్టుబడిన ముత్తునూరి ప్రభాకర్ అలియాస్ నగేష్‌కు పెద్దపల్లి కోర్టు 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.10 వేల జరిమానా విధించింది. పెద్దపల్లి తిలక్‌నగర్‌కు చెందిన ముత్తునూర్ ప్రభాకర్‌ని 2021లో నమ్మదగిన సమాచారం మేరకు ఎల్లమ్మ ఆలయం వద్ద పెద్దపల్లి టౌన్ ఎస్ ఐ కే.రాజేష్ తన సిబ్బందితో కలిసి తనిఖీ చేసి పట్టుకున్నారు. అతడి వద్ద గంజాయిని గుర్తించిన పోలీసులు పంచనామా నిర్వహించి కేస నమోదు చేశారు. అనంతరం అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించారు. కేసు దర్యాప్తు పూర్తిచేసి చార్జిషీట్ దాఖలు చేయగా, పెద్దపల్లి జిల్లా జడ్జి కోర్టులో విచారణ జరిగింది. జడ్జి కే.సునీత ఇరువర్గాల వాదనలు విని నేరం రుజువు కావడంతో శిక్ష ఖరారు చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకన రవి సాక్షులను ప్రవేశపెట్టి నేర నిరూపణకు కృషి చేశారు. పెద్దపల్లి డీసీపీ బి.రామ్‌రెడ్డి, పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ పర్యవేక్షణలో సాక్షుల హాజరుకు సహకరించిన ఇన్‌స్పెక్టర్ కే.ప్రవీణ్ కుమార్, కోర్టు కానిస్టేబుల్ గడ్డం మల్లేష్, సీఎంఎస్ పి.కోటేశ్వ రరావులను రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.



మృతుని కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండలం తేలుకుంట గ్రామానికి చెందిన వీఆర్ఏ గా విధులు నిర్వహించి అనారోగ్యంతో మృతి చెందిన నర్సయ్య కుటుంబానికి దహన సంస్కారాల నిమిత్తం జూలపల్లి మండల తహసీల్దార్ ఆధ్వర్యంలో ఆర్ఐ మల్లికార్జున్,సిబ్బంది చేతుల మీదుగా బాధిత కుటుంబానికి 10,000/ రూ,,ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు అధికారులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచేందుకు ఆర్థిక సహాయం అందించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలు కుంట గ్రామ జిపిఓ శ్రీనివాస్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్లలో తాగునీటి సమస్య నివారణకు చర్యలు తీసుకోవాలి

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణ ప్రజలకు భవిష్యత్తులో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందస్తు నివారణ చర్యలు తీసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ మున్సిపల్ అనుబంధ గ్రామం ఎకిన్ పూర్ శివారులో గల ఎస్సారెస్పీ కెనాల్ నుంచి మత్తడి ద్వారా కోరుట్ల లోని తాళ్ల చెరువుకు అలైన్‌మెంట్ ద్వారా నీటిని నింపాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. తాళ్ళచెరువు నుంచి నీటిని అయ్యప్ప గుట్ట ఫిల్టర్ బెడ్ కు మళ్ళించి అత్యవసర సమయంలో పట్టణ వాసులకు తాగునీరు అందించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను ఆదేశించారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఏవైనా అంతరయాలు, కరువు పరిస్థితులు ఏర్పడిన సందర్భంలో ఈ ప్రత్యామ్నాయ విధానం ద్వారా పట్టణ ప్రజలకు నిరంతరాయంగా తాగునీటిని అందించే అవకాశం ఉంటుందన్నారు. అలైన్‌మెంట్ పనులతో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత రైతుల తో ముందస్తుగా చర్చించాలన్నారు. రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సారెస్పీ నీటిని ఉపకాలువ ద్వారా తాళ్ల చెరువులోకి నీటిని మళ్ళించి



నింపడం వల్ల భవిష్యత్తులో కోరుట్లలో తాగునీటి సమస్య నివారించవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. మిషన్ భగీరథ మరమ్మత్తు పనుల్లో వేగం పెంచాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. మూడు రోజులుగా పట్టణంలో మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సమస్య పరిష్కారంలో అధికారుల తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సూచనలతో వెంటనే స్పందించి పనులు పూర్తి చేసిన అధికారులు నీటి సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకున్నారు. ఎమ్మెల్యే వెంట కోరుట్ల ఆర్డిఓ జీవాకర్ రెడ్డి, ఎమ్మార్వో కృష్ణ చైతన్య మున్సిపల్ కమిషనర్ రాఘవేంద్ర, ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, తదితరులున్నారు.

వ్యవసాయ బావిలో ప్రభుత్వ మందులు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణం అయ్యప్ప గుట్ట సమీపంలోని ఓ వ్యవసాయ బావిలో గడువు తీరిన ప్రభుత్వ మందులు, వైద్య వ్యర్థాలు పెద్ద ఎత్తున బయట పడ్డాయి. స్థానికంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు అందించాల్సిన లక్షలాది రూపాయల విలువైన గడువు ముగిసిన మందుల డబ్బాలు, సూదులు, బ్లౌజులు వంటి బయో వ్యర్థాలు వ్యవసాయ బావిలో ప్రత్యక్షం కావడంతో స్థానికంగా కలకలం రేపింది. తెలంగాణ ప్రభుత్వం సరఫరా చేసినట్టుగా ముద్రలు, బ్యాచ్ నంబర్లు కలిగిన మందులను గుట్టు చప్పుడు కాకుండా తీసుకువచ్చి పారవేసినట్లుగా తెలుస్తోంది. సమీపంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి లేదా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మందుల లేక ఎవరైనా ఇతర ప్రాంతాల నుంచి తీసుకువచ్చి ఇక్కడ పడవేశారన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రిలోని మందులను బహిరంగ ప్రదేశాల్లో ఇష్టా రీతిలోపడవేయడం ద్వారా పర్యవరణానికి ముప్పు వాటిల్లే ప్రమాదం లేకపోలేదు. గడువుతీరిన మందులను ప్రత్యేక పద్ధతుల్లో తరలించాల్సి ఉండగా ఇలా నిర్లక్ష్యయ పూరితంగా వ్యవసాయ బావిలో పడేయటం సరికాదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు ఈ విషయంలో విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

గిరిజన రైతులకు పెరటి కోళ్ల పెంపకంపై శిక్షణ

కోరుట్ల, ప్రభాతవార్త :

గిరిజన రైతులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి, వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పడే లక్ష్యంతో పి.వి. నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం, పశు వైద్య కళాశాల, కోరుట్లలో ఐసీఐఆర్ గిరిజన ఉప ప్రణాళిక ఆధ్వర్యంలో పెరటి కోళ్ల పెంపకం, ఇంటి వద్దనే దాణా తయారీపై ఒకరోజు ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ ప్రాంతానికి చెందిన 25 మంది గిరిజన రైతులు పాల్గొన్నారు.శిక్షణలో భాగంగా ప్రాంతీయ పరిస్థితులకు అనువైన కోళ్ల జాతుల ఎంపిక, పెంపకం పద్ధతులు, కోడిపిల్లల బ్రూడింగ్, టీకాల నిర్వహణ, ఆరోగ్య సంరక్షణ, స్థానికంగా లభించే ముడి పదార్థాలతో తక్కువ ఖర్చుతో సమతుల్య దాణా తయారీ, అజొల్లా వినియోగం, మార్కెటింగ్



అవకాశాలపై రైతులకు అవగాహన కల్పించారు. అంతేకాకుండా, నాటు కోడి మాంసంతో విలువ ఆధారిత మాంస ఉత్పత్తుల తయారీపై ప్రాయోగిక శిక్షణ కూడా అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డా. డి. శ్రీనివాస్, డా. జె. రాజు, డా. సుధీర్ బాబు, ఎస్బిఐ కోరుట్ల మేనేజర్ లింకన్ సాహు, కళాశాల అధ్యాపకులు డా. శిరీష, డా. కీర్తన, డా. దివ్య, డా. శ్రీనివాస్, డా. సౌమ్య, డా. శ్రీకాంత్, డా. వెంకటేష్ పాల్గొన్నారు.

పంట కుంట పనులను పరిశీలన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని ఐలాపూర్ గ్రామంలో చేపడుతున్న పంటకుంట పనులను ఎంపీడీవో వోదెల రామకృష్ణ పరిశీలించారు. పంటకుంటల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తితో పాటు , నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఎక్కువ కూలీలు హాజరై వీబీ జి రామ్ పథకాన్ని సద్వి నియోగం చేసుకోవాలన్నారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేందుకు పంటకుంటలు ఎంతగానో ఉపయోగ పడతాయని, రైతులు ఈ పనులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ రామకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రవీణ్, కార్యదర్శి పాల్గొన్నారు.

16వ వార్డు ప్రజలకు మిషన్ భగీరథ నీరు అందించడమే లక్ష్యంగా చర్యలు

కోరుట్ల, ప్రభాతవార్త :

పట్టణంలోని 16వ వార్డు లో ప్రజలకు అవసరమయ్యే భగీరథ వాటర్ కొరకు డిఈ , అధికారుల దృష్టి కి తీసికెళ్ళి వెంటనే మరమ్మ తులు చేపట్టాలని కోరడంతో వెంటనే స్పందించి వార్డు ప్రజల సౌకర్యార్థం కౌన్సి లర్ పొట్ట సురేందర్ ఆధ్వర్యం లో పనులు ప్రారం భించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈ సూర్య శ్రీనివాస్, వార్డు ప్రజలు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు



కోరుట్ల వార్త



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత యూనిఫాంల పంపిణీ

మేడిపల్లి, ప్రభాతవార్త :



తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాల మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థి విద్యార్థినులకు ఉచిత యూనిఫాంల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ కొంక వేణు ఆధ్వర్యంలో కళాశాల అభివృద్ధి కమిటీచేతుల మీదుగా విద్యార్థులకు యూనిఫాంలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ మార్గం నర్సిరెడ్డి, కమిటీ సభ్యులు చేపూరి నాగరాజు, నవీన్ రెడ్డి, దశరథ్ రెడ్డిలతో పాటు కళాశాల అధ్యాపక బృందం అనీష్, విశ్వప్రసాద్, రాజు ,సాయికృష్ణ, రాంబాబు, రాజశేఖర్, అరుణ్, లక్ష్మణ్ జ్ఞానేశ్వర్, నాగేశ్వరి,విద్యార్థులు పాల్గొన్నారు.

పిఆర్సి వెంటనే అమలు చెయ్యాలి

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ డిమాండ్



మేడిపల్లి, ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం పిఆర్సి వెంటనే అమలు చెయ్యాలని ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. సమస్యల సేకరణలో భాగంగా జరిగిన సమావేశంలో తీర్మానం చేశారు. ఉమ్మడి మండలాల కాంపెయిన్ లో భాగంగా జిల్లా అధ్యక్షులు కొక్కుల రాంచంద్రం మాట్లాడుతూ పి ఆర్ సి రిపోర్ట్ తెప్పించుకొని పిట్మెంట్ ప్రకటించాలని, సి పి ఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చెయ్యాలని, పెండింగ్ లో వున్న అన్ని డి ఏ లను తక్షణమే మంజూరు చెయ్యాలన్నారు. ఈపెండింగ్ లో వున్న పెన్షనర్ల, రెగ్యులర్ ఉపాధ్యాయుల బిల్లులను, బకాయిలను మంజూరు చేసి ఖాతాల్లో జమచెయ్యాలన్నారు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి ఎట్ల గోవర్ధన్, మండల నాయకులు నారాయణ మనోహర్, సంతోష్, అశోక్ లు పాల్గొన్నారు..

గడిబురుజుల గడ్డ మైసమ్మ తల్లి ఆలయం కోసం పోరాటం

కోరుట్ల, ప్రభాతవార్త : కోరుట్ల పట్టణంలోని అత్యంత పురాతనమైన గడిబురుజుల వద్ద గల గడ్డ మైసమ్మ తల్లి ఆలయ నిర్మాణం కోసం గతంలో ఎన్నో పోరాటాలు చేశామని ఎండోమెంట్ ధార్మిక సెల్ కన్వీనర్ మాడవేణి నరేష్ అన్నారు. భారతీయ జనతా పార్టీ ఎండోమెంట్ ధార్మిక సెల్ ఆధ్వర్యంలో కీలక సమావేశం నిర్వహించి, ఆలయానికి సంబంధించిన 5,000 గజాల స్థలం, పాత ఇంటి నంబర్లు, ప్రస్తుత ఇంటి నంబర్లు, వీఎల్టి నంబర్లు, చారిత్రక ఆధారాలు, కీలకమైన డాక్యుమెంట్లు అన్నింటినీ సమగ్రంగా సేకరించి పరిశీలించారు. గడిబురుజుల స్థలాలు డాక్యుమెంట్ చేయడం గానీ గడిబురుజుల స్థలాల కొరకు దొరలకు అండగా కోరుట్ల ప్రముఖులు ఉన్నారన్నారు. గడి బురుజుల స్థలాలకు సంబంధించిన చారిత్రక ఆధారాలు, వాస్తవాలను కొంతమంది వెన్నుదన్నుగా నిలుస్తూ సహకరిస్తున్నారని ఆరోపించారు. త్వరలోనే అన్ని సాక్ష్యాధారాలతో ప్రజల ముందుకు వచ్చి, ఆలయ నిర్మాణం కోసం తదుపరి కార్యాచరణను చేపడతామన్నారు.

పైలాన్ ముఖ్యమా ప్రజల ప్రాణాలు ముఖ్యమా

అంతర్గాం, ప్రభాత వార్త : పైలాన్ ముఖ్యమా ప్రజల ప్రాణాలు ముఖ్యమా అనేది రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ స్పష్టం చేయాలనీ రామగుండం పట్టణం కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరి హరి ప్రసాద్ అన్నారు. గురువారం రామగుండం పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో హరి ప్రసాద్ ఈ మేరకు మాట్లాడారు. పైలాన్ కారణంగా తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, పలువురు ప్రాణాలు కూడా కోల్పోయారనే ఉద్దేశ్యం తో పైలాన్ తొలగించి మరోచోటు ఏర్పాటు చేసేందుకు కార్పొరేషన్ అధికారులు నిర్ణయం తీసుకున్నప్పటికి బి ఆర్ ఎస్ నాయకులు కావాలనే గొడవకు దిగారని ఆరోపించారు.పైలాన్ తొలగిస్తున్న క్రమంలో మాజీ ఎమ్మెల్యే చందర్ జేసిబి డ్రైవర్ పై దాడికి పాల్పడి తన స్థాయిని మరిచి వీధి రౌడీ ల ప్రవర్తించాడని విమర్శించారు. అనంతరం మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ నాయకులు ముగ్గురు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, కౌశిక హరి, వ్యాల్ల హరీష్ రెడ్డి లు బి ఆర్ ఎస్ అధిష్టానం మెప్పు పొందెందుకు ఒకరికి మించి మరొకరు గొడవలో పాలుపంచుకొని మైలేజీ పొందే ప్రయత్నం చేశారని విమర్శించారు. కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు బంధారపు బుగ్గ రాములు గౌడ్,బల్వాన్ సింగ్, బైరి కిరణ్ గౌడ్, ఎండీ జబ్బార్, సాదుల రమేష్, సూర తార, దండుగుల రజిత, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు...

కోనరావుపేట - జూలపల్లి డబుల్ రోడ్డుకు రూ.3 కోట్ల నిధులు

అభివృద్ధి పనులకు ఆమోదం.. మాజీ సర్పంచ్ కూసుకుంట్ల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మిఠాయిల పంపిణీ

జూలపల్లి,ప్రభాతవార్త: పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా కోనరావుపేట నుంచి జూలపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ప్రతిపాదనల మేరకు రూ.3 కోట్ల నిధులతో పనులకు ఆమోదం లభించింది.ఈ విషయం తెలుసుకున్న గ్రామ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గురువారం మాజీ సర్పంచ్ కూసుకుంట్ల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కోనరావుపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు కలిసి మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కూసుకుంట్ల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. కోనరావుపేట నుంచి జూలపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్ల నిధులు మంజూరు కావడం సంతోషకరమని తెలిపారు.ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే రెండు గ్రామాల ప్రజలకు రాకపోకల సౌకర్యం మెరుగుపడటంతో పాటు ప్రయాణ సమయం కూడా తగ్గుతుందని అన్నారు.గ్రామ అభివృద్ధిలో భాగంగా 52 ఇందిరమ్మ ఇళ్లకు ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.2.60 కోట్ల నిధులు,సీసీ





రోడ్ల నిర్మాణానికి రూ.50 లక్షలు, గ్రామపంచాయతీ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయించడం హర్షణీయమని పేర్కొన్నారు.గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావుకు గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తయితే కోనరావుపేట,జూలపల్లి గ్రామాల మధ్య రవాణా సౌకర్యం మరింత మెరుగుపడనుంది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఈ నిధులు ఎంతగానో ఉపయోగపడనున్నాయి.ఈ కార్యక్రమంలో సంగసాని పెద్దిరెడ్డి,రాజారాం రెడ్డి,మేకల రాజేశం,గంగిపెల్లి చుక్కయ్య,మెతుకు కాంతయ్య,కత్తెర్ల తిరుపతి,గ్రామ వార్డు సభ్యులు దాడి కుమార్,సాయికిషోర్,రవీందర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మహిళా సైక్లింగ్
ప్రతిభకు ఖేలో ఇండియా వేదిక

ఈ నెల 16, 17 తేదీల్లో హైదరాబాద్‌లో జోనల్ లీగ్ పోటీలు



గోదావరిఖని,ప్రభాతవార్త: మహిళల్లో సైక్లింగ్ క్రీడను ప్రోత్సహించడం తోపాటు యువ క్రీడాకారిణులకు పోటీల్లో రాణించే అవకాశాలు కల్పించే లక్ష్యంతో అస్మిత ఖేలో ఇండియా ఉమెన్స్ సైక్లింగ్ జోనల్ లీగ్ నిర్వహిం చనున్నారు. ఈ నెల 16, 17 తేదీల్లో హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వ విద్యాలయం ఎస్ఏటీజీఎస్ వెలోడ్రోమ్‌లో ట్రాక్ సైక్లింగ్ పోటీలు జరగనున్నాయి. సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ సైక్లింగ్ అసోసియేషన్ ఈ పోటీలను నిర్వహిస్తోంది. మహిళా ఎలైట్, జూనియర్, సబ్‌జూనియర్ విభాగాల్లో క్రీడాకారిణులు పోటీపడనున్నారు. మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం, ప్రతిభావంతులైన బాలికలను సైక్లింగ్ వైపు ప్రోత్సహించడం ఈ లీగ్ లక్ష్యమని పెద్దపల్లి జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్య దర్శి తగరపు శంకర్ తెలిపారు.జిల్లా బాలికా క్రీడాకారిణులకు ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఎలాంటి ప్రవేశ రుసుము లేదని, సైకిళ్లను నిర్వాహకులే సమకూరుస్తారని వెల్లడించారు. క్రీడాకారిణులు తమ స్పోర్ట్స్ యూనిఫామ్ తీసుకురావాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు ఈ నెల 9వ తేదీలోపు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 7981141744, 9032762247 నంబర్లను సంప్రదించాలని కోరారు.



ఎల్ ని నో పరిస్థుతులలో పంటల సాగు,
ఆరుతడి పంటల మీద రైతులకు అవగాహన

జూలపల్లి,ప్రభాతవార్త: మండలంలోని కుమ్మరికుంట,వడ్కాపూర్, పెద్దాపూర్ గ్రామాలలో ప్రస్తుత ఎల్ ని నో పరిస్థుతులలో పంట సాగు, పంటల మార్పిడి మీద అవగాహన సదస్సులు నిర్వహించారు.యాసంగి సీజనుకి ఎల్ నినో ప్రభావం వలన వచ్చే నీటి ఎద్దడిని తట్టుకునేందుకు వరికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలు అయినా మినుములు,పెసర్లు,శనగ,వేరుశనగ,మొక్కజొన్న, జొన్న,నువ్వులు,పొద్దు తిరుగుడు పంటలు సాగు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు సూర ప్రభుదాసు,తొగరు శ్రీనివాస్,ఎఈఓ లు కిరణ్మయి,రాకేష్,రాజేష్ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కరీంనగర్ 31వ డివిజన్‌లో మంచి నీటి బోరు మోటార్ ప్రారంభించిన మేయర్.

కరీంనగర్, ప్రభాతవార్త : నగర ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి, త్రాగు నీటి వసతి సౌకర్యాల కల్పనలో భాగంగా గురువారం 31వ డివిజన్ దుర్గమ్మగడ్డ హనుమాన్ దేవాలయాన్ని సందర్శించారు. దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేత పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం కార్పొరేటర్ ముఖద్దర్ హుస్సేన్ అలీతో కలిసి మంచి నీటి బోరు మోటారును అధికారికంగా ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ. నగరంలోని ప్రతి డివిజన్ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నగరపాలక సంస్థ ఆద్వర్యంలో మా పాలకవర్గం నిరంతరం కృషి చేస్తోందని. ప్రస్తత ఎల్ నినో ప్రభావం, రానున్న వేసవి కాలం దృష్ట్యా నగర ప్రజల త్రాగు నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.నగరంలో ప్రజల త్రాగు నీటి సరఫరా లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ప్రాధాన్యతగా మంచి నీటి వసతి సౌకర్యాలతో పాటు డివిజన్లలో రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి క్రార్యక్రమాల లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు. వివిధ గ్రాంట్ల ద్వారా ప్రజల మౌలిక వసతుల కల్పన కోసం చేపట్టిన పనులను ప్రారంభం చేసి శరవేగంగా పూర్తి చేసేలా చర్యలు తీస్కుంటున్నమని, దుర్గమ్మ గడ్డ పరిసర ప్రాంతాల్లోని భక్తులకు, స్థానిక ప్రజలకు తాగునీటి సమస్య తీర్చేందుకు ఈ బోరు మోటార్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నగరపాలక సంస్థ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.



ప్రభుత్వ ఉద్యోగాల పేరిట మోసాలు:

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : రైల్వే, కోర్టులు, జడ్పీ తదితర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి నిరుద్యోగుల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసి మోసాలకు పాల్పడిన కేసులో మరో ఐదుగురు నిందితులను కరీంనగర్॥ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. నిందితులు నిరుద్యోగులను లక్ష్యంగా చేసుకుని ఒక్కొక్కరి వద్ద నుంచి రూ.1 లక్ష నుంచి రూ.2.50 లక్షల వరకు వసూలు చేశారు. బాధితుల్లో నమ్మకం కలిగించేందుకు రైల్వే టికెట్ కలెక్టర్లుగా నటించడం, నేరుగా రైల్వే స్టేషన్లకు తీసుకెళ్లడం, నకిలీ నియామక ఉత్తర్వులు, సర్వీస్ బుక్కులను తయారు చేసి చూపించడం వంటి పద్ధతులను అవలంబించారు. ఈ విధంగా వసూలు చేసిన సొమ్మును నిందితులు తమలో తాము పంచుకున్నారు. ప్రధాన నిందితుడు సహా ముఠా అరెస్ట్: ఈ కేసులో ప్రధాన నిందితుడైన దూడపాక తిరుపతి (ఏ 1)ని గతంలోనే (08092026) పోలీసులు అరెస్ట్ చేయగా, అతనితో కలిసి నేరానికి పాల్పడిన మరో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో: జక్కుల నరసింహమూర్తి (ఏ 2) కోలా వెంకటేశ్వర్లు (ఏ 3) ఈట్ల సత్యం (ఏ 5) బడుగు రాజశేఖర్ (ఏ6) పెంట అంజయ్య (ఏ 7)లు ఉన్నారు. నిందితుల వద్ద నుండి ఒక హ్యుందాయ్ ఐ20 హుందయ్_20) కారు, ఐదు మొబైల్ ఫోన్లు, ఒక నకిలీ సర్వీస్ బుక్, ఒక నకిలీ నియామక పత్రాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిరుద్యోగులు ఉద్యోగాల పేరిట దళారులను నమ్మి మోసపోవద్దని పోలీసులు హెచ్చరించారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపకుడు ఆరెల్లి మల్లేష్



పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌కు చెందిన సిరిగిరి నర్సయ్య లక్ష్మి దంపతుల కుమారుడు సిరిగిరి మోహన్ మురళీ అక్షయ వివాహ వేడుకలు నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని సీఎం రావు గార్డెన్స్‌లో బుధవారం జరిగాయి. ఈ వేడుకల్లో ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాప కుడు ఆరెల్లి మల్లేష్ పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి, ఆశీర్వదించారు. ఆయన వెంట ఉప్పులేటి అర్జున్, పోతుగంటి శివ తదితరులున్నారు.

నవంబర్ 7న ఓదెల మండల సమావేశం.

ఎంపీడీవో అనిల్ రెడ్డి.

ఓదెల, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి 45 రోజులకు ఒకసారి నిర్వహించాల్సిన మండల ప్రజా పరిషత్ స్థాయి సమావేశాన్ని నవంబర్ 7న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో అనిల్ రెడ్డి తెలిపారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, మండల స్థాయి అధికారులు హాజరుకానున్నారు. ఈ సమావేశంలో మండల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై చర్చించనున్నట్లు ఎంపీడీవో ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



కళాకారుల పోరాటానికి సంపూర్ణ మద్దతు

సమస్య పరిష్కారమయ్యే వరకు అండగా ఉంటాం.. సిపిఐ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:



మెట్‌పల్లి పట్టణంలో లలిత కళా సమితి స్థలాన్ని కాపాడుకోవాలనే డిమాండ్‌తో కళాకారులు చేపట్టిన రిలే నిరసన దీక్షలు రెండో రోజైన గురువారం కూడా కొనసాగాయి. పట్టణంలోని పాత శాస్త్రి చౌరస్తా వద్ద ఖాదీ సంస్థ ఎదుట లలిత కళా సమితి, మెట్‌పల్లి పాత తాలూకా ప్రాంత కళాకారుల సమాఖ్య ఆధ్వర్యంలో ఈ మూడు రోజుల రిలే దీక్షలు నిర్వహిస్తున్నారు. కళాకారులకు చెందిన లలిత కళా సమితి స్థలం ఆక్రమణకు గురైందని, ఆ స్థలాన్ని కాపాడుకోవడంతో పాటు తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని సందర్శించిన సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి కళాకారులకు సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు. కళాకారులు తమ హక్కుల పరిరక్షణ కోసం చేస్తున్న పోరాటానికి సీపీఐ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. కళాకారుల సమస్యను సంబంధిత ఉన్నతాధికారులు, మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమస్య పరిష్కారమయ్యే వరకు కళాకారులకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. తమ సంస్థ స్థలాన్ని పరిరక్షించుకోవడం కోసమే శాంతియుతంగా రిలే నిరసన దీక్షలు చేపడుతున్నామని తెలిపారు. సమస్య పరిష్కారమయ్యే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు చెన్న విశ్వనాథం, ఎండీ ఉస్మాన్, భూమయ్య, గణేష్, లలిత కళా సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టెల గంగాధర్, జిల్లా రంగస్థల కళాకారుల సమాఖ్య కన్వీనర్ కోటగిరి వెంకటస్వామి, టీఆర్ఎస్ కోరుట్ల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు, కళాకారులు ఇల్లెందుల కృష్ణమాచారి, కళాసమితి ప్రధాన కార్యదర్శి కోటగిరి చైతన్య, డీఎల్ఎన్ వర్మ, అనంతం, లక్ష్మణ్, బండారి గంగారం, శ్రీనివాస్, రాజారాపు బ్రహ్మయ్య, శ్రీధర్, వంగల భక్తం, రాజు, రాజేందర్, కొండా మురళి, తోట గంగారం, మట్టెల శ్రీనివాస్, క్రాంతి, జనార్దన్, కాలాలి రాజారెడ్డి, సుంకే అశోక్, అంజయ్య, రాజారెడ్డి, శేఖర్, సత్యం తదితర కళాకారులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ - 2047 లక్ష్య సాధనలో యువతదే కీలక పాత్ర

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



భారతదేశానికి 2047 నాటికి స్వాతంత్రం వచ్చి వందేళ్లు పూర్తయ్యే సమయానికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే వికసిత్ భారత్ - 2047 లక్ష్యమని, ఈ లక్ష్య సాధనలో యువత కీలక పాత్ర పోషించాలని యువ సంవాద్ కార్యక్రమంలో వక్తలు పిలుపునిచ్చారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఇట్టేడి రాజు (శేఖర్ రెడ్డి) ఆదేశాల మేరకు, బీజేవైఎం ఐటీ సెల్ కన్వీనర్ పుస్తెం మహేందర్ అధ్యక్షతన వికసిత్ భారత్ - 2047 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశయమైన వికసిత్ భారత్ సంకల్పాన్ని ప్రజల్లోకి, ముఖ్యంగా కళాశాల విద్యార్థుల్లోకి తీసుకెళ్లడమే యువ సంవాద్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. విద్యార్థులు కేవలం ఉద్యోగాల కోసమే కాకుండా నూతన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని, ఆవిష్కరణలకు ప్రాధాన్యతనిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. 2047లో అభివృద్ధి చెందిన భారతదేశాన్ని చూడాలంటే నేటి యువతలో బాధ్యత, నైపుణ్యం, క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. యువత ఆలోచనలు, ఆచరణే రేపటి భారతదేశ నిర్మాణానికి పునాదులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ తీగల శ్రీధర్ రెడ్డి, మండల నాయకులు దానికేన రాజేందర్, మారుతి, గుండాల సందీప్, అజయ్, అభి తదితరులు పాల్గొన్నారు.

దేశ భవిష్యత్తు నిర్మాణంలో యువతదే కీలకపాత్ర

మల్లాపూర్, ప్రభాతవార్త



:దేశ భవిష్యత్తు నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకమని, 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే లక్ష్య సాధనలో యువత క్రియాశీలకంగా భాగస్వాములు కావాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం జూనియర్ కళాశాలలో వికసిత్ భారత్ - 2047 కార్యక్రమంలో భాగంగా యువ సంవాద్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశయమైన వికసిత్ భారత్ సంకల్పాన్ని ప్రజల్లోకి, ముఖ్యంగా కళాశాల విద్యార్థుల్లోకి తీసుకెళ్లడమే యువ సంవాద్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు. నేటి యువత ఆలోచనలే రేపటి భారతదేశ నిర్మాణానికి పునాదులని, యువతలో చైతన్యం, బాధ్యత, దేశభక్తి పెంపొందినప్పుడే అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యం సాకారమవుతుందని అన్నారు. 2047 నాటి భారతదేశాన్ని అభివృద్ధి పథంలో చూడాలంటే నేటి యువత క్రమశిక్షణ, పట్టుదల, నైపుణ్యాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కొండ గణేష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు శంకర్ రెడ్డి, గజ్జి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మి, ప్రధాన కార్యదర్శి ఇల్లందుల కాంతయ్య చారి, వెంకటేష్, గౌతమ్, రమేష్, ఎర్ర రాజుతో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ

మల్లాపూర్, ప్రభాతవార్త:



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిరిపూర్‌లో గురువారం మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్‌ను ఎంఈఓ కేతిరి దామోదర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి, సమాజంలో శాస్త్ర విజ్ఞానాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు.జిల్లా కోఆర్డినేటర్ బందరు కంటి శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి పోటీలు నవంబర్ 12 వరకు, మండల స్థాయి ప్రతిభా పరీక్ష నవంబర్ 21న నిర్వహించనున్నట్లు తెలిపారు. 8, 9, 10 తరగతుల సైన్స్, గణితం, సాంఘిక శాస్త్రం, సమకాలీన శాస్త్ర సాంకేతిక అంశాలపై పరీక్ష ఉంటుందని వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆకుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు జలంధర్, ప్రణీత రాణి, లక్ష్మీనారాయణ, జ్యోతి, రాజమణి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టం జరిగిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ఎకరానికి రూ.30 వేల పంట నష్టపరిహారం చెల్లించాలి

.సీపీఐ నాయకులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి.

మెట్‌పల్లి రూరల్, ప్రభాతవార్త:



కరువు పరిస్థితి వల్ల వరి పంటలు ఎండిపోయి నష్టం జరిగిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకుని,ఎకరానికి రూ.30 వేలు నష్టపరిహారం అందించాలని సీపీఐ రాష్ట్ర నాయకులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి అన్నారు.రాష్ట్రంలో కరువు పరిస్థితులతో అల్లాడుతున్న రైతుల కష్టాలను తెలుసుకొని వారికి అండగా నిలవాలన్న సీపీఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జగిత్యాల జిల్లా సీపీఐ నాయకుల బృందం మండలంలోని రంగారావుపేట గ్రామంలో గురువారం పంట పొలాలు సందర్శించారు.ఈసందర్భంగా చాడ వెంకట రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితుల కారణంగా వరి పంటలు ఎండిపోవడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారని,రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి రాని పరిస్థితి నెలకొందన్నారు.పంట నష్టపోయిన రైతుల వివరాలను అధికారులు తక్షణమే సేకరించి, క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేసి నివేదికలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు.అలాగే కరువు పరిస్థితుల్లో రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనిదినాలను పెంచాలని, చిన్న,సన్న కారు,కౌలు రైతుల కుటుంబాలకు ఉపాధి కల్పించడం ద్వారా వారి ఆర్థిక ఇబ్బందులను కొంతవరకు తగ్గించవచ్చన్నారు.ఎల్‌నినో ప్రభావం పేరుతో కొందరు దళారులు బియ్యం ధరలను కృత్రిమంగా పెంచుతూ,ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని,కిలో బియ్యాన్ని సుమారు రూ.100కు విక్రయిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్న వారిని గుర్తించి,వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.కార్యక్రమంలో భాగంగా రంగారావుపేట గ్రామ పంచాయతీని సందర్శించిన చాడ వెంకట్ రెడ్డిని గ్రామ సర్పంచ్ గుర్రాల బాలరాజు శాలువాతో సన్మానించారు.ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్న విశ్వనాథం,సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్,జిల్లా కార్యవర్గ సభ్యులు మునుగురు హనుమంతు,ఎండి అక్రం, వెన్న సురేష్,రాదక్క, ఏఐటీయూసీ బీడీ కార్మిక సంఘం అధ్యక్షుడు సుతారీ రాములు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఏశమేని గణేష్, మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఉస్మాన్,వినయ్,సత్తక్క, తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

ఖాదీ ప్రతిష్ఠాన్‌లో అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరిపించాలి



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త

:మెట్‌పల్లి పట్టణంలోని ఖాదీ గ్రామోద్యోగ ప్రతిష్ఠాన్‌లో జరుగుతున్నాయని ఆరోపిస్తున్న అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విజిలెన్స్ విచారణ చేపట్టాలని బీజేపీ డిమాండ్ చేసింది. ఈ మేరకు 16వ వార్డులోని బీజేపీ కార్యాలయంలో గురువారం కౌన్సిలర్ బొడ్ల రమేష్ మాట్లాడారు.వెల్లుల్ల రోడ్డులోని ఖాదీ దుకాణాల నిర్మాణంలో అక్రమాలు చోటుచేసుకున్నాయని, మున్సిపల్ అనుమతులు లేకుండానే నిర్మాణాలు చేపట్టారని ఆరోపించారు. దీనివల్ల ప్రతి సంవత్సరం మున్సిపాలిటీకి లక్షల రూపాయల ఆదాయం నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నారు. అనుమతులు లేకుండా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌లపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం అనంతరం ఒక్కో దుకాణానికి లక్షల రూపాయల డిపాజిట్లు వసూలు చేశారని, సబ్‌లీజు పేరుతో కొందరు అధిక మొత్తంలో డిపాజిట్లు తీసుకోవడంతో పాటు అడ్డగోలుగా అద్దెలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీజేపీ నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బొడ్ల రమేష్‌తో పాటు బీజేపీ నాయకులు అరిసె మురళి, అరిగెల రాకేష్, సుంకేటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ లక్ష్య సాధనలో యువతదే కీలక పాత్ర

బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు రమేష్ యాదవ్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:



బీజేవైఎం మెట్‌పల్లి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు రమేష్ యాదవ్ నేతృత్వంలో యువ సంవాద్ - వికసిత్ భారత్ 2047 కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఇట్టేడి రాజు (శేఖర్ రెడ్డి) ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడంలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. యువత నైపుణ్యాలను పెంపొందించుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు.కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు దొనికేల నవీన్, ఉపాధ్యక్షుడు బొడ్ల ఆనంద్, ప్రధాన కార్యదర్శి కలీకోట శ్రీకాంత్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి గుండవేని శేఖర్, ఉపాధ్యక్షుడు శంభోజి వివేక్, కోశాధికారి గణేష్, హరికృష్ణ, బండి నరసింహులు, పిప్పర ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మెరుగైన వసతులు

అంగన్వాడీ భవనానికి భూమిపూజ.ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.

మెట్‌పల్లిరూరల్,ప్రభాతవార్త



అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ,బాలింతలకు మెరుగైన వసతులు, పౌష్టికాహార కల్పించబడతాయని,అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో రూ.12 లక్షల నిధులతో నిర్మించనున్న నూతన అంగన్వాడీ భవన నిర్మాణానికి కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్‌గురువారంభూమిపూజకార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..అంగన్వాడీ కేంద్రాలు చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు, వారి ఆరోగ్య పరిరక్షణ, ప్రాథమిక విద్యాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.అంగన్వాడీ చిన్నారులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా నూతన భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ చేపూరి సుమలత జీవన్ రెడ్డి,ఉప సర్పంచ్ పిల్లి చిన్న మల్లేష,నాయకులు కోరెపు రవి,ఏపూరి శ్రీనివాస్ గౌడ్,ముదాం రమేష్, కోరెపు వెంకటేష్, తెలుకంటి గంగాధర్, మెరుగు సుదర్శన్, రాజారామ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో హెచ్చరికలు..వరి సాగుకు రైతుల సన్నద్ధ!

అవగాహన ఒకవైపు.
.సాగు పనులు మరోవైపు
రానున్న రోజుల్లో సాగునీరు,విద్యుత్‌పై రైతుల్లో ఆందోళన



ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

ఎల్‌నినో ప్రభావంతో రానున్న యాసంగి సీజన్‌లో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలున్నాయని అధికారులు హెచ్చరిస్తున్నారు.వరి సాగుకు బదులుగా తక్కువ నీటి అవసరమయ్యే ఆరుతడి పంటలు సాగు చేయాలని ఇల్లంతకుంట మండలంలోని అన్ని గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.అయితే మరోవైపు రైతులు మాత్రం వరి సాగుకు సన్నద్ధమవుతున్నారు.అధికారుల సూచనలు ఒకవైపు కొనసాగుతుండగా..రైతుల వ్యవసాయ పనులు మరోవైపు వేగం పుంజుకుంటున్నాయి.

ముందస్తుగా పొలాల సిద్ధం..

యాసంగి సీజన్ ప్రారంభానికి ముందే రైతులు పొలాలను సిద్ధం చేసుకుంటున్నారు.ఇప్పటికే మండలంలోని అనేక గ్రామాల్లో వరి సాగు కోసం భూములను దున్ని,చదును చేసే పనులు చేపట్టారు.మరికొన్ని గ్రామాల్లో రైతులు ఏకంగా నార్లు పోసి వారం రోజులు దాటింది.రానున్న రోజుల్లో వాతావరణ పరిస్థితులు ఎలా ఉంటాయోనన్న ఆందోళన ఉన్నప్పటికీ..సాగు పనులను ముందుకు తీసుకెళ్తున్నారు.గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఆలస్యం చేయకుండా వ్యవసాయ పనులు ప్రారంభిస్తున్నారు.

..వరి సాగుపైనే రైతుల మొగ్గు.

.మండలంలోని రైతులు ప్రధానంగా వరి పంటపైనే ఆధారపడుతున్నారు.గతంలో వరి సాగుతో వచ్చిన అనుభవం,మార్కెట్లో ధాన్యానికి ఉన్న డిమాండ్,ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా లభించే మద్దతు వంటి అంశాలు రైతులను వరి సాగువైపు మొగ్గు చూపిస్తున్నాయి.ప్రత్యామ్నాయ పంటల సాగుపై అధికారులు అవగాహన కల్పిస్తున్నా..వాటి దిగుబడులు,మార్కెటింగ్,గిట్టుబాటు ధరలపై రైతుల్లో స్పష్టత లేకపోవడంతో వరి సాగుకే ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలుస్తోంది.

..నీటి లభ్యతపై ఆందోళన.

.ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశాలు ఉండటంతో సాగునీటి లభ్యతపై రైతుల్లో ఆందోళన నెలకొంది.ముఖ్యంగా మండలంలోని పలు గ్రామాల రైతులు సాగునీటి కోసం చెరువులు,కాలువలు,బోరుబావులపై ఆధారపడుతున్నారు.రానున్న రోజుల్లో నీటి నిల్వలు ఎలా ఉంటాయి? పంటకు అవసరమైన సమయంలో నీరు అందుతుందా? అన్న ప్రశ్నలు రైతులను వేధిస్తున్నాయి.

విద్యుత్ సరఫరా కీలకం..

వరి సాగుకు నీటితోపాటు విద్యుత్ సరఫరా కూడా కీలకం కానుంది.బోరుబావుల ద్వారా నీటిని తోడుకునే రైతులకు నాణ్యమైన విద్యుత్ అవసరం.ప్రస్తుతం సాగు పనులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో రానున్న రోజుల్లో విద్యుత్ సరఫరా ఎలా ఉంటుందన్నది ప్రశ్నార్థకంగా మారింది.విద్యుత్ కోతలు,తక్కువ వోల్టేజీ సమస్యలు తలెత్తితే పంటలకు నీరందించడం కష్టమవుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

..రైతులకు స్పష్టత అవసరం.

.వరి సాగు చేయవద్దని సూచిస్తున్న అధికారులు..ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు మరింత స్పష్టమైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.సాగునీటి లభ్యత,విద్యుత్ సరఫరా,పంటల దిగుబడులు,మార్కెటింగ్ సదుపాయాలపై ముందస్తు సమాచారం అందిస్తే రైతులు సరైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుంది.ఇప్పటికే పొలాలు సిద్ధం చేసుకున్న,నార్లు పోసిన రైతులకు ఎలాంటి సూచనలు చేస్తారన్నది కూడా చర్చనీయాంశంగా మారింది.మొత్తంగా ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో యాసంగి సాగు మండల రైతులకు సవాలుగా మారే పరిస్థితులు కనిపిస్తున్నాయి.అధికారులు చెబుతున్న సూచనలు,రైతులు అనుసరిస్తున్న సాగు విధానాల మధ్య సమన్వయం ఎంతవరకు సాధ్యమవుతుందో వేచి చూడాలి.రానున్న రోజుల్లో సాగునీటి లభ్యత,విద్యుత్ సరఫరా పరిస్థితులే రైతుల పంట భవిష్యత్తును నిర్ణయించనున్నాయి.

ఎల్‌నినో ప్రభావంతో ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం

పొత్తూరులో ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ఎల్‌నినో ప్రభావంతో రానున్న యాసంగి పంటల సాగులో రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి అష్టల్ బేగం సూచించారు.తక్కువ నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని అధిక నీటి అవసరం ఉన్న పంటలకు బదులుగా ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని రైతులకు సూచించారు.ఇల్లంతకుంట మండలంలోని పొత్తూరు గ్రామంలో గురువారం ఆమె ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా దుకాణాల్లో ఎరువుల నిల్వలు,విక్రయాల తీరును పరిశీలించారు.రైతులకు నాణ్యమైన ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని,ఎరువుల విక్రయాల్లో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ప్రస్తుతం నెలకొన్న ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో వర్షపాతం



తగ్గే అవకాశం ఉండటంతో రైతులు సాగు ప్రణాళికలను మార్చుకోవాలని అష్టల్ బేగం పేర్కొన్నారు.తక్కువ నీటితో సాగు చేయగల మొక్కజొన్న,పెసర,మినుము,పొద్దుతిరుగుడు,నువ్వులు,కుసుమ వంటి ఆరుతడి పంటలను సాగు చేయడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు.పంటల ఎంపికలో స్థానిక వాతావరణ పరిస్థితులు,నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు,సూచనలు పాటిస్తూ సాగు చేపట్టాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ పాల్గొన్నారు.

ఉద్యమకారుల హక్కుల సాధనే లక్ష్యం

ఉద్యమకారుల జేఏసీ సంఘాల జిల్లా చైర్మన్ దేవరాజు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

ఉద్యమకారుల హక్కుల సాధనే లక్ష్యంగా పనిచేయడానికి సంఘం కృషి చేస్తుందని ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు దేవరాజ్ అన్నారు.శివనగర్ లో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ సంఘం కార్యాలయం జిల్లా చైర్మన్ దేవరాజు ప్రారంభించారు . ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ మాట్లాడుతూ ఉద్యమకారుల సంక్షేమం వారి సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యాలయం ఒక వేదికగా పనిచేస్తుంది అన్నారు. హక్కుల కోసం మేము నిరంతరం పోరాడుతాము అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు వాగ్దానం చేసిన 250,గజాల భూమి 25000, వేల రూపాయల పెన్షన్, ఉద్యమ కారుల గుర్తింపు కార్డులు ఈ మూడు ప్రధాన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల జేఏసీ గౌరవ అధ్యక్షులు బుస్స వేణు విష్ణు, కర్నె లక్ష్మ, తెలంగాణ వికాస సమితి జిల్లా కోఆర్డినేటర్ నడిమెట్ల శ్రీనివాస్, బొంపల్లి రవీందర్‌రావు , అన్నారపు రవీందర్, నాయిని ప్రతాప్, రమణ, గుజ్జె దత్తు,లాల దేవ,చాంద్ పాష,సింగారం దేవరాజు, తట్టని రణధీర్, వెల్దండి సాగర్ తదితరులు పాల్గొన్నారు



సిరిసిల్ల వార్త



యాదవ సంఘం నాయకులకు ఘన సన్మానం



ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

మండలములోని వెంకట్రావుపల్లి గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలోమండల యాదవ సంఘం అధ్యక్షులు ఓరుపుల రాములు యాదవ్‌తో పాటు గౌరవ అధ్యక్షులు మల్యాల మల్లేశం,ప్రధాన కార్యదర్శి బొల్లవేణి అజయ్‌లను గ్రామ యాదవ సంఘం ప్రతినిధులు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి,ఐక్యతకు నాయకులు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు.భవిష్యత్తులోనూ సంఘం మరింత బలోపేతం కావడానికి ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దారవేణి ఎల్లయ్య,ఉపాధ్యక్షులు తోటపెల్లి లక్ష్మీ ్మనారాయణ,పయ్యావుల ఎల్లయ్య,మల్లయ్య,ఐలయ్య,తిరుపతి,బీరయ్య,మల్లయ్య,నాగరాజు,ప్రశాంత్ ,జిల్లా నాయకులు నూనె శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి ఆత్మగౌరవ భవన నిర్మాణానికి రూ.5 కోట్ల నిధులు విడుదల

మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ప్రొసీడింగ్స్



సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :

పద్మశాలి ఆత్మగౌరవ భవన నిర్మాణానికి రూ.5 కోట్ల నిధులు విడుదల ప్రెసిడెంట్ కాపీని మంత్రి పొన్న ప్రభాకర్ చేతుల మీదుగా పద్మశాలి ప్రతినిధులకు గురువారం అందజేశారు. హైదరాబాద్‌లోని కోకాపేట ప్రాంతంలో పద్మశాలి ఆత్మగౌరవ భవన నిర్మాణం కోసం రెండు ఎకరాల భూమిని కేటాయించడంతో పాటు, భవన నిర్మాణానికి రూ.5 కోట్ల నిధులను విడుదల చేయడంతో పద్మశాలి నాయకులు అక్షరం చేశారు . బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వి. హనుమంతరావు పద్మశాలి ప్రతినిధులకు భూమి కేటాయింపు, నిధుల విడుదలకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని అందజేశారు. ప్రభుత్వ సలహాదారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పద్మశాలి ప్రతినిధులు ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పద్మశాలి సామాజిక వర్గ అభ్యున్నతికి, ఐక్యతకు, ఆత్మగౌరవానికి ఈ భవనం ఎంతో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్, హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ దూడం వెంకటరమణ, పద్మశాలి సంఘం తెలంగాణ ప్రాంత అధ్యక్షులు కాపర్తి మురళి, తెలుగు అకాడమీ చైర్మన్ కూరపాటి వెంకట నారాయణ, కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి, రాజన్న సిరిసిల్ల జిల్లా డీసీసీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, జగిత్యాల జిల్లా డీసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్య, నల్గొండ జిల్లా డీసీసీ అధ్యక్షులు పున్న కైలాస్ నేత, పీసీసీ ఉపాధ్యక్షులు సంగిశెట్టి జగదీశ్వర్‌తో పాటు పలువురు పద్మశాలి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీ పొలస్త్యేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ పొలాస గ్రామంలోని ప్రముఖ ప్రాచీన పుణ్యక్షేతం శ్రీ పొలస్త్యేశ్వర స్వామి ఆలయంలో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు,ఈవో ఎమ్మెల్యేకు వేదాశీర్వచనాలు అందించి, తీర్థప్రసాదాలు అందజేసి సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటా ్లడుతూ పరమేశ్వరుడి, నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో గెలుపొందిన తాను ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు.గతంలో ఆలయాల అభివృద్ధిని విస్మరించారని,తాను బాధ్యతలు స్వీకరించిన తర్వాత నియోజకవర్గంలోని అన్ని ఆలయాలకు నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. పొలాస క్షేత్రంలో కళ్యాణ మండపం, ప్రహరీ నిర్మాణం వంటి పనులు చేపట్టినట్లు పేర్కొంటూ, ప్రభుత్వం,దాతల సహకారంతోనే ఆలయాల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. పొలాస గ్రామంలో సుమారు 50 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయని,ఇళ్ల మంజూరుతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొందని హర్షం వ్యక్తం చేశారు.అనంతరం ఎల్నినో ప్రభావంపై మాట్లాడుతూ,ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న వాతావరణ సమస్య



అని,దీనిపై కొందరు కావాలని ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు,రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవాలని కోరారు.మారే వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు ముందస్తు ప్రణాళికతో ఆరుతడి పంటలను మాత్రమే సాగు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకర్,ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి,ఆలయ చైర్మన్ భూమన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం,ఏఎంసీ డైరెక్టర్ జైరాం,నాయకులు సురేష్,సత్యనారాయణ గౌడ్,తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యువతలో ఎన్నికలలో ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించాలి

ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌ల ద్వారా వ్యాసరచన,
క్విజ్ పోటీలు నిర్వహించాలి
నవంబర్ 2 నుంచి 18 వరకు మూడు స్థాయిల్లో పోటీల నిర్వహణ
– భారత ఎన్నికల సంఘం
తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ..యువతలో ఎన్నికలలో ఓటు హక్కు ప్రాముఖ్యత పై అవగాహన పెంపొందించాల నీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు భారత ఎన్నికల సంఘం యువతలో ఎన్నికల అవగాహనను పెంపొందించేందుకు చేపట్టిన కొత్త కార్యక్రమాల్లో భాగంగా, తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సి. సుదర్శన్ రెడ్డి గురువారం అన్ని జిల్లా ఎన్నికల అధికారులు, జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జగిత్యాల జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూయువతలో ప్రజాస్వామ్య విలువలు, ఎన్నికల ప్రక్రియ, ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించేందుకు భారత ఎన్నికల సంఘం ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టింది. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (దినివీ) ఆధ్వర్యంలో రాష్ట్రంలోని



ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌ల (ఎన్నికల అక్షరాస్యత క్లబ్‌లు) ద్వారా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించాలని నిర్ణయించారు.ఈ పోటీలను మూడు దశల్లో నిర్వహించనున్నారు. మొదటి దశలో నవంబర్ 2 నుంచి 7వ తేదీ వరకు పాఠశాలలు, కళాశాలల స్థాయిలో పోటీలు నిర్వహిస్తారు. అనంతరం నవంబర్ 10 నుంచి 13వ తేదీ వరకు నియోజకవర్గ స్థాయిలో, నవంబర్ 16 నుంచి 18వ తేదీ వరకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించనున్నారు.విద్యార్థుల్లో ఎన్నికల వ్యవస్థపై అవగాహన పెంపొం దించడం, ప్రజాస్వామ్య ప్రక్రియలో యువత భాగ స్వామ్యాన్ని ప్రోత్స హించడం, బాధ్యతాయుతమైన ఓటర్లుగా తీర్చిదిద్దడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.విద్యార్థులు వ్యాసరచన, క్విజ్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని ఎన్నికల ప్రక్రియ, ఓటు హక్కు, ప్రజాస్వామ్య వ్యవస్థపై తమ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యాసంస్థల్లో ఏర్పాటు చేసిన ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌ల ద్వారా ఈ పోటీలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధి కారులు, విద్యాసంస్థల యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. యువతలో ఎన్నికల అక్షరాస్యతను పెంపొందించడం ద్వారా ప్రజా స్వామ్యాన్ని మరింత బలోపేతం చేయవచ్చని, ఎన్నికల ప్రక్రియలో చైతన్యవంతమైన యువత భాగస్వామ్యం ఎంతో కీలకమని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ప్రసూనాంబ, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన మెంగు లక్ష్మీ రాజన్నర్సు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ హాజరై నూతన గృహాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు చీరను కానుకగా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి,ఉప సర్పంచ్ సత్తిరెడ్డి,ధర్మారం సర్పంచ్ సుమలత మల్లేష్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల ముకుందం,నాయకులు పురిపాటి రాజిరెడ్డి,మాజీ ఎంపీటీసీ గిద్దె శంకర్, నల్ల స్వామి రెడ్డి,దనేశ్వర్ రావు,సత్తవ్వ వార్డు సభ్యులు,లత,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



హోంగార్డుల సేవలు ఎంతో విలువైనవి
జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

హోంగార్డుల సేవలు ఎంతో విలువైనవి అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన హోంగార్డుల సేవలను గుర్తిస్తూ, వారికి ప్రభుత్వం మంజూరు చేసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్‌లో భాగంగా హోంగార్డులు నరసింహులు, వెంకయ్యలకు ఒక్కొక్కరికి రూ.1.30 లక్షల చొప్పున మంజూరైన చెక్కులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో హోంగార్డుల సేవలు ఎంతో విలువైనవని, పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ విధి నిర్వహణలో వారు అందించిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా వారి సంక్షేమానికి పోలీస్ శాఖ ప్రాధాన్యత ఇస్తుందని, ప్రభుత్వం తరఫున వారికి అందాల్సిన ఆర్థిక ప్రయోజనాలు సకాలంలో అందేలా శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ సైదులు పాల్గొన్నారు

జగిత్యాల వార్త



నర్సింగాపూర్ వృద్ధాశ్రమ నిర్వహణకు స్వచ్ఛంద సంస్థల నుండి దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ నర్సింగాపూర్ గ్రామం,టి.ఆర్.నగర్ వద్ద కొత్తగా నిర్మించిన 25 పడకల ప్రభుత్వ వృద్ధాశ్రమాన్ని కోమేనేజ్‌మెంట్ పద్ధతిలో నిర్వహించేందుకు అర్హత కలిగిన స్వచ్ఛంద సంస్థల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.నిరుపేద వయోవృద్ధులకు ఆశ్రయం,రక్షణ,ఆరోగ్య సంరక్షణ,పోషణ పునరావాసం కల్పించడమే ఈ ఆశ్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ వృద్ధాశ్రమ నిర్వహణ ఖర్చులో 70 శాతం ప్రభుత్వం,30 శాతం ఎంపిక చేసిన స్వచ్ఛంద సంస్థ భరిస్తుందని వెల్లడించారు.నమోదు చేసుకుని కనీసం మూడేళ్ల అనుభవం ఉండి,ఆదాయపు పన్ను శాఖ 12 ఏ రిజిస్ట్రేషన్ కలిగి,వయోవృద్ధుల సంక్షేమంలో సేవలందించిన లాభాపేక్ష లేని సంస్థలు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు.ఆసక్తి గల సంస్థలు తమ పూర్తి వివరాలు,గత మూడేళ్ల ఆడిట్ నివేదికలు, పాలక మండలి వివరాలు,ఇతర అనుభవ పత్రాలతో జగిత్యాలలోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు.ఈ దరఖాస్తుల స్వీకరణకు నవంబర్ 13 చివరి తేదీగా నిర్ణయించినట్లు స్పష్టం చేశారు. అనంతరం నవంబర్ 23న ఎంపిక కమిటీ ద్వారా దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి,నవంబర్ 30న తుది ఎంపికతో పాటు అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం జరుగుతుందని వివరించారు. మరిన్ని వివరాల కోసం పని దినాలలో జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

సంక్షేమ పథకాల చెక్కుల పంపిణీ
ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం ..
గంగారం తండాలో సంత్ సేవాలాల్ విగ్రహ ప్రతిష్ఠ
కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



కొడిమ్యాల, ప్రభాతవార్త: జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండల పరిధిలోని లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మి పథకాల కింద మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం కొడిమ్యాల పీఏసీఎస్ పరిధిలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే మండలంలోని గంగారం తండాలో సంత్ సేవాలాల్ ఆలయంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి, సర్పంచ్ లు జీవన్ రెడ్డి, వినోద్ నాయక్, ఉప సర్పంచ్ నర్సయ్య, ప్రాక్స్ చైర్మన్ రాజ నర్సింగరావు, మాజీ కెడిసిబి డైరెక్టర్ మల్లికార్జున్ రెడ్డి, వైస్ ఎంపిపి ప్రసాద్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

బాణసంచా ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

టూ టౌన్ సీఐ సృజన్ రెడ్డి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త

:దీపావళి పండుగ వేడుకల్లో భాగంగా బాణసంచా కాల్చే సమయంలో ప్రజలు, ముఖ్యంగా చిన్నారుల కంటి భద్రత విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ టూ టౌన్ సీఐ సృజన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఖివాసన్ ఐ కేర్ హాస్పటల్‌ఖి నందు నిర్వహించిన 'సురక్షి త కళ్లు.. సురక్షి త దీపావళి' అవగాహన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా సీఐ సృజన్ రెడ్డి మాట్లాడుతూ... చిన్న పిల్లలు బాణసంచా కాల్చే సమయంలో తల్లిదండ్రులు దగ్గరుండి పర్యవేక్షి ంచాలని సూచించారు. కొద్దిపాటి అజాగ్రత్త వల్ల కంటి చూపు దెబ్బతినే ప్రమాదం ఉందని, బాణసంచా కాల్చేటప్పుడు తగినంత దూరం పాటిస్తూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.అనంతరం హాస్పిటల్ వైద్యులు డాక్టర్ మైథిలి, డాక్టర్ హరిత, డాక్టర్ శ్రీలేఖ మాట్లాడుతూ... బాణసంచా ప్రమాదాల వల్ల గాయపడే



చిన్నారుల కోసం ఉచిత వైద్య సేవలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. నవంబర్ 4 నుండి 12వ తేదీ వరకు 15 ఏళ్లలోపు చిన్నారులకు బాణసంచా వల్ల కంటి గాయాలైతే ఉచితంగా వైద్య సేవలు అందిస్తామన్నారు. తీవ్రమైన గాయాలైతే ఆపరేషన్లు (శస్త్రచికిత్సలు) కూడా ఉచితంగా చేస్తామని వెల్లడించారు. ఈ ఉచిత సేవలు దేశవ్యాప్తంగా 95కు పైగా నగరాల్లోని 200 కంటే ఎక్కువ వాసన్ ఐ కేర్, ఏఎస్‌జీ, ఐ హాస్పిటల్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజర్ వంశీ, ఆసుపత్రి సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

కరీంనగర్‌లో నో ట్రాఫిక్ రూల్స్?

నిబంధనలు ఉల్లంఘిస్తున్నా పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు?

నంబర్ ప్లేట్లు లేని బైక్‌లు.ట్రిపుల్ రైడింగ్..సెల్‌ఫోన్ డ్రైవింగ్.

. మైనర్ల వాహన చోదకం!

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త

:కరీంనగర్ నగరంలో ట్రాఫిక్ నిబంధనల అమలు ప్రశ్నార్థకంగా మారుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రహదారి భద్రతపై అవగాహన కల్పించాల్సిన ట్రాఫిక్ పోలీసులు, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనదారులపై కఠిన చర్యలు తీసుకోవడంలో నిరక్ష ్యం వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ట్రాఫిక్ నియంత్రణపై ప్రకటనలకే పరిమితమవుతున్నారే తప్ప, క్షేత్రస్థాయిలో పరిస్థితుల్లో మార్పు కనిపించడం లేదని పలువురు విమర్శిస్తున్నారు.నంబర్ ప్లేట్లు లేని బైక్‌లు.. ట్రిపుల్ రైడింగ్!కరీంనగర్ బస్టాండ్ పరిసరాల్లో కొద్దిసేపు పరిశీలిస్తే నంబర్ ప్లేట్లు లేని ద్విచక్ర వాహనాలు, ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, మైనర్లు డ్రైవింగ్ చేయడం వంటి ఉల్లంఘనలు కనిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్లపై తిరుగుతున్న వాహనాలపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.సెల్‌ఫోన్ డ్రైవింగ్‌తో ప్రమాదాలకు ఆహ్వానం!వాహనాలు నడిపే సమయంలో సెల్‌ఫోన్ వినియోగం ప్రమాదాలకు ప్రధాన కారణాల్లో ఒకటిగా మారుతోంది. డ్రైవింగ్‌పై ఏకాగ్రత కోల్పోవడం వల్ల ప్రమాదాలు జరిగి పలువురు గాయాలపాలవుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. కొందరు శాశ్వత అంగవైకల్యానికి



గురవుతుండగా, మరికొందరు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇంతటి ప్రమాదకర పరిస్థితులు ఉన్నప్పటికీ, సెల్‌ఫోన్ డ్రైవింగ్‌ను అరికట్టేందుకు నిరంతర తనిఖీలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.షాపింగ్ మాల్స్ వద్ద ట్రాఫిక్ ఇక్కట్లు!నగరంలోని ప్రధాన షాపింగ్ మాల్స్ పరిసరాల్లో నిత్యం ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పార్కింగ్ నిర్వహణ, వాహనాల రాకపోకల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజలు అంటున్నారు. రద్దీ సమయాల్లో ట్రాఫిక్ సిబ్బందిని అందుబాటులో ఉంచి వాహనాల రాకపోకలు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకోవాలి!నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్, అధిక శబ్దం చేసే సైలెన్సర్ల వినియోగం, మైనర్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలను అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని నగరవాసులు కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రధాన కూడళ్లు, బస్టాండ్, షాపింగ్ మాల్స్ పరిసరాల్లో ట్రాఫిక్ నియంత్రణను పటిష్టం చేయాలని సూచిస్తున్నారు.ట్రాఫిక్ నిబంధనలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. రహదారి భద్రత విషయంలో నిరక్ష్యాన్నికి తావులేకుండా కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు ఇప్పటికైనా ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది..

పీఎం రహత్, రహ్‌వీర్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి.

.ప్రమాద సమయంలో నిరక్ష ్యం వద్దు.. వెంటనే స్పందించి ప్రాణాలు కాపాడాలి

రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్యం అందించాలి

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ ప్రతినిధి:

రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు నిరక్ష్యంగా వ్యవహరించకుండా వెంటనే స్పందించి బాధితులకు సాయం అందించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. సకాలంలో వైద్యం అందించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడవచ్చని, ప్రమాద బాధితులను ఆసుపత్రికి చేర్చేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.కరీంనగర్ కలెక్టరేట్‌లో గురువారం పీఎం రహత్, రహ్‌వీర్ పథకాల అమలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాద బాధితులకు సత్వర వైద్య సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 112 నంబర్‌కు ఫోన్ చేసి పోలీస్, అగ్నిమాపక, అంబులెన్స్ సేవలను పొందవచ్చని తెలిపారు. ఈ సేవలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.రూ.1.5 లక్షల వరకు నగదు రహిత వైద్యంరోడ్డు ప్రమాద బాధితులకు పీఎం రహత్ పథకం కింద రూ.1.5 లక్షల వరకు నగదు రహిత వైద్య సేవలు అందిస్తారని కలెక్టర్ వివరించారు. బాధితుల ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా సకాలంలో నాణ్యమైన వైద్యం అందించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణ వైద్యం అందించి ప్రాణాలను కాపాడటమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారురూ.25 వేల ప్రోత్సాహకంరోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన వారికి రహ్‌వీర్ పథకం కింద రూ.25 వేల నగదు ప్రోత్సాహకం అందిస్తారని కలెక్టర్ తెలిపారు. బాధితులకు సాయం చేసే వారికి చట్టపరమైన రక్షణ కల్పించడంతోపాటు వారి వివరాలను గోప్యంగా ఉంచుతారని పేర్కొన్నారు. ప్రమాదాల నివారణకు సమష్టి కృషిరోడ్డు ప్రమాదాల వివరాలను ఈడీఏఆర్ విధానంలో డిజిటల్‌గా నమోదు చేయడం ద్వారా ప్రమాదాలపై విచారణ, పరిహారం అందజేత, రహదారి భద్రతా చర్యలను మెరుగుపరచవచ్చని కలెక్టర్ తెలిపారు. హెల్మెట్ ధరించడం, సీటు బెల్టు పెట్టుకోవడం, వేగ పరిమితులను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చన్నారు. రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రమాదాల నివారణకు ప్రజలు, అధికారులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు.హిట్ అండ్ రన్ బాధితులకు పరిహారంహిట్ అండ్ రన్ ప్రమాదాల్లో మరణించిన వారి కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల పరిహారం అందించే పథకం అమల్లో ఉందని కలెక్టర్ తెలిపారు. కరీంనగర్ జిల్లాలో అర్హులైన బాధితులు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు. పరిహారం పొందే విధానం, పథకం ప్రయోజనాలపై జిల్లా ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి, డీఆర్ఓ స్వామి, డీటీఓ జైపాల్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజగోపాల్‌రావు, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఏసీపీ శ్రీనివాస్ జీ, ఈడీఏఆర్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ గౌడ్, ఆరోగ్యశ్రీ డిస్ట్రిక్ కోఆర్డినేటర్ మోతే రాజు, డిఎం విజయ్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయికి తిమ్మాపూర్ విద్యార్థిని రిషిత

ఆర్చరీ పోటీల్లో ప్రతిభ.. కోల్‌కతా జాతీయ ఛాంపియన్‌షిప్‌కు ఎంపి

తిమ్మాపూర్, ప్రభాత వార్త,నవంబర్ 5:

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని ఎల్ఎండీ కాలనీ మహాత్మా జ్యోతిబా ఫూలే బాలికల గురుకుల కళాశాలలో 8వ తరగతి చదువుతున్న గొల్లన రిషిత ఆర్చరీ క్రీడలో విశేష ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైంది.2026 సెప్టెంబర్ 27న నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చాటిన రిషిత సబ్‌జూనియర్ విభాగంలో ఆర్చరీ ఇండియన్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైంది. అక్టోబర్ 30 నుంచి నవంబర్ 1 వరకు



పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని తన ప్రతిభను చాటింది.విద్యార్థిని సాధించిన విజయంపై కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సరిత, ఉపాధ్యాయులు, సిబ్బంది, ఫిజికల్ డైరెక్టర్ హర్షం వ్యక్తం చేసి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు.

కరీంనగర్ వార్త

ఈవీఎం గోదాములో భద్రతా ఏర్పాట్ల పరిశీలన

.రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి

కరీంనగర్, ప్రభాతవార్త :



జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును గురువారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. శ్రీనివాస్ రెడ్డి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. గోదాములో యంత్రాల భద్రతకు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు.నిబంధనల మేరకు నిరంతర పర్యవేక్షణ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనల ప్రకారం ఈవీఎం, వీవీప్యాట్ గోదాములను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తున్నామని, సంబంధిత నివేదికలను ఎప్పటికప్పుడు ఎన్నికల సంఘానికి పంపిస్తున్నామని తెలిపారు. గోదాములోని భద్రతా గదులు, పర్యవేక్షణ వ్యవస్థను పరిశీలించి, విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, భద్రత విషయంలో నిరక్ష ్యం వహించవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బీజేపీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ ప్రతినిధి పడిశెట్టి భూమయ్య, టీడీపీ ప్రతినిధి ఎర్రబెల్లి రవీందర్, ఎంఐఎం ప్రతినిధి బర్కత్ అలీ, తహసీల్దార్ ఎం. రాజేష్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు

ప్రజ్ఞాభారతి పాటల పోటీల్లో ఆల్ఫోర్స్ విద్యార్థుల ప్రతిభ.

కరీంనగర్, ప్రభాతవార్త :



ప్రజ్ఞాభారతి ఆధ్వర్యంలో నిర్వహించిన పాటల పోటీల్లో కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పదో తరగతి విద్యార్థి ఏ. అభిరామ్ ప్రథమ బహుమతి సాధించగా, అదే తరగతికి చెందిన వి. శ్రీనిధి ప్రోత్సాహక బహుమతి గెలుచుకుంది.వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ప్రజ్ఞాభారతి వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ఈ పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు దేశభక్తి భావాన్ని పెంపొందించేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు.విజేతలను అభినందిస్తూ పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మన్నెంపల్లి లో పశువైద్య శిబిరం

తిమ్మాపూర్, ప్రభాత వార్త



:మన్నెంపల్లి గ్రామంలోని పశువుల ఆరోగ్య పరిరక్షణతో పాటు గర్భకోశ వ్యాధుల నివారణ కోసం మండల పశువైద్యాధికారి డాక్టర్ మోనిక ఆధ్వర్యంలో ప్రత్యేక పశువైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మన్నెంపల్లి గ్రామ సర్పంచ్ పొన్నం సునీత అనిల్ ముఖ్య అతిథిగా హాజరై పశువైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని పాడి రైతులకు పశువుల ఆరోగ్యంపై నిరంతర వైద్య సేవలు, అవసరమైన చికిత్సలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. పాడి పరిశ్రమను ప్రోత్సహించడం ద్వారా రైతుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడటమే లక్ష ్యమని పేర్కొన్నారు. 57 పశువులకు గర్భకోశ వ్యాధుల నివారణకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్సలు అందించారు. పశువుల ఆరోగ్యం, వ్యాధుల నివారణ, పశువుల సంరక్షణపై పాడి రైతులకు వైద్యులు పలు సూచనలు మరియు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వినోద్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్, కరీంనగర్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ సుస్మిత, డాక్టర్ రేణుక, కమలాకర్, బుచ్చయ్య పాల కేంద్రం అధ్యక్షుడు

రైతుల నోట్లో మట్టి కొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం
ఎమ్మెల్యే పాడి కౌశిక్

రెడ్డిజమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నోట్లో మట్టి కొట్టిందని, గోదావరి నుంచి 750 టీఎంసీలు, కృష్ణా నుంచి 250 టీఎంసీలు కలిపి మొత్తం వెయ్యి టీఎంసీల నీటిని వినియోగించుకోకుండా సముద్రం పాలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విమర్శించారు. కమలాపూర్ మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల వద్ద రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని, ధాన్యంలో తరుగు పేరుతో అధిక కోతలు విధించకుండా నిబంధనల ప్రకారం వెంటనే కొనుగోళ్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... కేంద్ర జల సంఘం గణాంకాల ప్రకారం కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద ఇప్పటికీ 25 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉన్నప్పటికీ, కాళేశ్వరం ద్వారా నీటిని ఎందుకు ఎత్తిపోయడం లేదని ప్రశ్నించారు. గతంలో కేటీఆర్‌తో కలిసి వేలాది మంది రైతులతో కన్నెపల్లిని సందర్శించి నీటిని లిఫ్ట్ చేయాలని కోరినా ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపడ్డారు. సాగునీరు అందక హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాలు, రెండు పట్టణాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పదెకరాలు ఉన్న రైతు నాలుగైదు ఎకరాలు, ఐదెకరాలు ఉన్న రైతు కేవలం ఒకటి రెండు ఎకరాలు మాత్రమే సాగు చేసుకునే దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రైతులకు ఏనాడూ సాగునీటి సమస్య



రాకపోగా, 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా సకాలంలో అందాయని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే నీళ్ల సమస్యలు, కరెంటు కోతలు, ఎరువుల కొరత మొదలయ్యాయని, క్వింటాల్‌కు రూ. 500 బోనస్ హామీ బోగస్‌గా మారిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు రోజుకు మూడు టీఎంసీల నీటిని ఎత్తే సామర్థం ఉందని, రాజకీయాలు పక్కనపెట్టి ఇప్పటికైనా నీటిని లిఫ్ట్ చేసి కమలాపూర్, ఇల్లంతకుంట, జమ్మికుంట, వీణవంక, హుజురాబాద్ మండలాలు, పట్టణాల రైతులకు సాగునీరు అందించాలని కోరారు. నీళ్ల అందుబాటులో ఉన్నా క్రాప్ హాలిడే ప్రకటించడం సరికాదని, ఆ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో నష్టపోయే ప్రతి రైతుకు ఎకరాకు రూ. 50 వేల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వైఖరి మార్చుకోకపోతే రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని, అన్నదాతల హక్కుల కోసం బిఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సంపత్ రావు, వైస్ చైర్మన్ ఇంద్రసేన రెడ్డి, సత్యనారాయణ రావు, మాజీ జడ్పీటీసీ నవీన్, మార్కెట్ చైర్మన్ ఝాన్సీ రవీందర్, కేడీసీసీ డైరెక్టర్ కృష్ణప్రసాద్, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు రాజేష్, పుల్ల శ్రీను, శ్రీకాంత్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌తో పాటు పలువురు సర్పంచ్‌లు, సింగిల్ విండో డైరెక్టర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ ఆదాయానికి గండి
ట్రేడ్ లైసెన్స్ ఎగవేతదారులపై చర్యలు తీసుకోవాలి
30వ వార్డు కౌన్సిలర్ చందా రాజు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలో ట్రేడ్ లైసెన్స్ రుసుములు చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న మార్వాడీలతో పాటు అన్ని దుకాణాలపై తనిఖీలు నిర్వహించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ నెల 2వ తేదీన మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు 30వ వార్డు కౌన్సిలర్ చందా రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పట్టణంలోని కొన్ని దుకాణాల సముదాయాల యజమానులు తప్పుడు సెల్ఫ్ డిక్లరేషన్ పత్రాలు సమర్పిస్తూ, గృహాల కొలతల ప్రకారం చెల్లించాల్సిన లక్షలాది రూపాయల పన్నులను మున్సిపాలిటీకి చెల్లించకుండా ఎగవేస్తున్నారని ఆయన ఆరోపించారు. స్థానికంగా ఉండే కొంతమంది రాజకీయ నాయకులు వీరికి అండగా నిలుస్తుండడం వల్ల గత కొన్ని సంవత్సరాలుగా మున్సిపాలిటీకి ట్రేడ్ లైసెన్సుల రూపంలో రావాల్సిన లక్షలాది రూపాయల ఆదాయం నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నారు. ఈ విషయాలన్నింటినీ పరిగణలోకి తీసుకొని, 30వ వార్డు పరిధిలోని దుకాణాలపై విచారణ జరిపి ఆయా దుకాణాల కొలతలు సేకరించి, పన్నులు ఎగవేస్తున్న వారిపై నిబంధనల ప్రకారం పెనాల్టీలు విధించి డబ్బులు వసూలు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరినట్లు తెలిపారు.ఇదిలా ఉంటే, ఇటీవల జరిగిన ఎన్నికల్లో తనపై పోటీ చేసి ఓడిపోయిన కొంతమంది



వ్యక్తులు మార్వాడీలను ప్రోత్సహిస్తూ ఒక ముఠాగా ఏర్పడి, సంబంధిత వార్డు కౌన్సిలర్ లేదా అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తున్నారంటూ అసత్యపు ప్రచారాన్ని ప్రారంభిస్తున్నారని చందా రాజు మండిపడ్డారు. ఒక ప్రజాప్రతినిధిగా తాను గానీ, అధికారులు గానీ డబ్బులు ఆశిస్తే షాపుల యజమానులకు నేరుగా నోటీసులు ఇవ్వాల్సిన అవసరం ఉండదని, మున్సిపల్ కార్యాలయం నుండి నోటీసులు జారీ అయితే దానికి సంపూర్ణ బాధ్యత ఆ కార్యాలయానికే ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలిచే దమ్ము లేకనే కొందరు ఇలా పనిచేస్తున్న ప్రజాప్రతినిధులపై ఆరోపణలు చేయిస్తున్నారని, ఇలాంటి బెదిరింపులకు ఎవరూ భయపడేది లేదన్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలో అసలు ట్రేడ్ లైసెన్సులు తీసుకోకుండా వ్యాపారాలు నిర్వహిస్తూ ఆదాయానికి గండికొడుతున్న వారిని సైతం గుర్తించి అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ చందా రాజుడిమాండ్ చేశారు.

కరువు జిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకోవాలి
సీపీఎం జిల్లా కార్యదర్శి వాసుదేవ రెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

ఎల్‌నినో ప్రభావంతో జిల్లావ్యాప్తంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడి వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని, జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి ప్రభుత్వాలు తక్షణమే ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం హుజురాబాద్‌లోని సీపీఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జిల్లాలోని 16 మండలాల్లో కరువు ఛాయలు అలుముకున్నప్పటికీ, కేవలం మూడు మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించి ప్రభుత్వం చేతులు దులుపుకుందని మండిపడ్డారు. హుజురాబాద్ మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించినా ఆచరణలో ప్రజలకు ఎలాంటి సహాయం అందడం లేదన్నారు. సాగు, తాగునీటి కొరత తీవ్రమై పంటలు ఎండిపోవడంతో రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 50 వేల కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ సాధించేలా రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని కోరారు. పంట నష్టాన్ని అంచనా వేసి వాణిజ్య పంటలకు ఎకరాకు రూ. 50 వేలు, ఇతర పంటలకు రూ. 30 వేల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.



హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస వైద్య సౌకర్యాలు కరువయ్యాయని వాసుదేవ రెడ్డి తెలిపారు. గత మూడు నెలలుగా బీపీ మాత్రలు కూడా అందుబాటులో లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూసి, అవసరమైన వైద్య సిబ్బందిని నియమించాలని కోరారు. అలాగే పూర్తిస్థాయి మోలిక వసతులు కల్పించకుండా ప్రజలపై టోల్ భారం మోపడం తగదని, టోల్ ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఏసీ, డీలక్స్, సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ బస్సులు బస్టాండ్‌లోకి రాకుండా బైపాస్ రోడ్డు గుండా వెళ్లిపోతుండటంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని, అన్ని బస్సులు బస్టాండ్‌లో ఆగేలా ఆర్టీసి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ప్రతాప్ శ్రీనివాస్, కొప్పుల శంకర్, కదిరె రమేష్, కొంకట చంద్రయ్య, రాచపల్లి సారయ్య, వెంకటేష్, మోరే మహేష్, మైస చేరాలు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే.

వీణవంక, ప్రభాత వార్త:వీణవంక

మండల కేంద్రానికి చెందిన అమృత ప్రభాకర్ తల్లి ,కోర్కల్ గ్రామములో అదే గ్రామానికి చెందిన ఎసిపి సార్ల రాజు తండ్రి పోచయ్య లు అనారోగ్యంతో మృతిచెందారు.ఇదిలా మండలములోని కోర్కల్ గ్రామానికి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. తమ నాయకుల ద్వారా సమాచారమందుకొన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గురువారము మృతుల కుటుంబాలను పరా మ ర్శించి,మృతికి గల కారణాలు తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట స్థానికి సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్,సింగిల్ విండో చైర్మన్ మావురపు విజయ భాస్కర్ రెడ్డి,సర్పంచ్ మ్యాడాగోని తిరుపతి,మాజీ ఎంపీపీ రేణుక తిరుపతిరెడ్డి, మాజీ జడ్పీటీసీ మాడ వనమాల సాధవరెడ్డి,ఉప సర్పంచ్ తాళ్ళ పల్లి మహేష్ తో వివిధ గ్రామాల బి ఆర్ ఎస్ నేతలు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త



పద్మశాలి ఆత్మగౌరవ భవనానికి నిధుల కేటాయింపుపై సంబరాలు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త



:హైదరాబాద్‌లోని కోకాపేటలో పద్మశాలి ఆత్మగౌరవ భవనం నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం విలువైన భూమిని కేటాయించడంతో పాటు రూ. 5 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల హుజూరాబాద్ నియోజకవర్గ పద్మశాలి, కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గురువారం పట్టణంలో నాయకులు ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుని ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.తెలంగాణలో పద్మశాలీలను గుర్తించి సముచిత స్థానం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సీనియర్ నేత వి. హనుమంతరావు, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడూరి శ్రీనివాస్, చేనేత కార్పొరేషన్ చైర్మన్ దూడం వెంకటరమణలకు, వివిధ చేనేత, పద్మశాలి సంఘాల నాయకులకు వారు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా చేనేత సంఘం అధ్యక్షుడు బండారి సదానందం, నాయకులు సంగం శ్రీనివాస్, సంగం సత్యనారాయణ, మెడికల్ శ్రీనివాస్, బీసీ నాయకులు కాజీపేట శ్రీనివాస్, కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు పుల్లా రాధ, టౌన్ అధ్యక్షుడు మార్త రవీందర్, గడ్డం రాఘవేంద్ర, మండల అధ్యక్షుడు కోమటి సదానందం, దాసి సదానందంతో పాటు పలువురు బీసీ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు భరోసా పేరుతో సైబర్ మోసాలు.
.. అన్నదాతలు అప్రమత్తంగా ఉండాలి... ఏడీఏ సునీ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త



:ప్రభుత్వ 'రైతు భరోసా' నిధుల పేరుతో జరుగుతున్న సైబర్ మోసాల పట్ల అన్నదాతలు అప్రమత్తంగా ఉండాలని హుజూరాబాద్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు (ఏడీఏ) సునీత సూచించారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రైతు భరోసా పథకం నిధులు ఖాతాలో జమ కావాలంటే తాము పంపిన లింకులపై క్లిక్ చేయాలంటూ సైబర్ నేరగాళ్లు ఫోన్లకు ఎస్ఎంఎస్, వాట్సాప్ సందేశాలు పంపుతున్నారని ఆమె తెలిపారు. ఇలాంటి మోసపూరిత సందేశాలను రైతులు ఎట్టిపరిస్థితుల్లోనూ నమ్మవద్దని, గుర్తుతెలియని లింకులను ఓపెన్ చేయవద్దని హెచ్చరించారు.వ్యవసాయ శాఖ గానీ, ప్రభుత్వం గానీ ఇలాంటి లింకులు పంపదని ఆమె స్పష్టం చేశారు. రైతులు తమ బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ, ఏటీఎం పిన్, ఆధార్ సమాచారాన్ని ఫోన్ ద్వారా ఎవరితోనూ పంచుకోవద్దని కోరారు. ఆర్థికపరమైన మోసాలకు గురికాకుండా ప్రతి రైతు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏడీఏ సునీత విజ్ఞప్తి చేశారు.

మూడు గ్రామాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్.



వీణవంక,ప్రభాతవార్త,

:వీణవంక మండలము లో నీ కనపర్తి ,బ్రాహ్మణపల్లి,కోర్కల్ గ్రామాలను గురువారం జిల్లా అడిషనల్ తానాజీ వాడ్కే సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె కనపర్తి ల నిర్మిస్తున్న మహిళా సమైక్య సంఘ భవనాన్ని పరిశీలించి,త్వరిత గతిన పూర్తిచేయాలన్నారు.అంతే కాకుండా అన్ని గ్రామాల్లో ఇంకుడు గుంతలు నిర్మించుకొనేలా అధికారులు అవగాహన కల్పించాలను సూచించారు.కోర్కల్ గ్రామములో నీ డబుల్ బెడ్ రూమ్ లను పరిశీలించారు. ఆమె వెంట తహసిల్దార్ ముద్దసాని రమేష్, ఎంపిడిఓ వెంకటేశ్వర రెడ్డి,ఇంజనీరు లోహిత్ రెడ్డి సర్పంచులు మహాకళ ఉమా శ్యామ్ సుందర్ రెడ్డి,మండల కుమార స్వామి, ఎపిఎం సుధాకర్ తో పాటు తదితరులు ఉన్నారు.

64 ఖాళీలతో కృషి విజ్ఞాన్ ఫెర్టిలైజర్స్ జాబ్ మేళా

సేల్స్, ఫీల్డ్ డెవలప్‌మెంట్ పోస్టులకు నియామకాలు.. అర్హులైన మహిళలు, పురుషులకు అవకాశం



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: కృషి విజ్ఞాన్ ఫెర్టిలైజర్స్ కంపెనీలో ఖాళీగా ఉన్న 64 పోస్టుల భర్తీకి పెద్దపల్లి జిల్లాలో ఈ నెల 10వ తేదీ మంగళవారం జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఉదయం 11 గంటలకు పెద్దకల్వలలోని సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం మొదటి అంతస్తులో గల గది నంబర్ 233లోని జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయంలో ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం పోస్టుల్లో 60 సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, 4 ఫీల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఉద్యోగాలు ఉన్నాయని పేర్కొన్నారు. సేల్స్ ఎగ్జిక్యూటివ్స్‌కు ఇంటర్మీ డియట్, డిగ్రీ లేదా డిప్లొమా విద్యార్హతలు ఉండాలని, ఫీల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పోస్టులకు బీఎస్సీ అగ్రికల్చర్ అర్హత తప్పనిసరి అని తెలిపారు. పురుషులు, మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చని, ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.10,000 నుంచి రూ.18,000 వరకు జీతం చెల్లించడంతో పాటు టీఏడీఏ, ఇన్సెంటివ్స్ కూడా అందించనున్నట్లు వివరించారు. ఎంపికైన వారికి పెద్దపల్లి జిల్లా పరిధిలోనే పని కేటాయిస్తారని వెల్లడించారు. ఉద్యోగాలపై ఆసక్తి ఉన్నవారు తమ అప్‌డేటెడ్ సీవీ/రెజ్యూమ్, విద్యార్హతల ధ్రువీకరణ పత్రాల జిరాక్స్, అప్‌డేటెడ్ ఆధార్ కార్డు జిరాక్స్, అనుభవ ధ్రువీకరణ పత్రాలతో జాబ్ మేళాకు హాజరై రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాల కోసం 8985336947, 8121262441 ఫోన్ నంబర్లను సంప్రదించాలని ఎం. రాజశేఖర్ కోరారు.

ఓబీసీ మోర్చా పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా నియామకం

బీజేపీ నాయకులకు కృతజ్ఞతలు



ఓదెల, ప్రభాతవార్త: ఓదెల మండలం గతంలో ఏబీవీపీ, బీజేవైఎం, బీజేపీ పార్టీలో వివిధ హోదాల్లో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేసిన సేవలను గుర్తించిన బీజేపీ నాయకత్వం, తమకు ఓబీసీ మోర్చా పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా ఆది సతీష్, జిదుల సారయ్య, కార్యదర్శిగా తుడి రాజేందర్ లకు బాధ్యతలు అప్పగించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానియా మకానికి సహకరించి, తమపై ఇంతనమ్మకం ఉంచిన బీజేపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి కి, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామకృష్ణారెడ్డి కి, జిల్లా మరియు రాష్ట్ర స్థాయి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ఓబీసీ మోర్చా బలోపేతానికి, బీజేపీ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని వారన్నారు

విద్యార్థుల్లో వైజ్ఞానిక స్ఫూర్తి నింపిన సేవలకు సత్కారం

పూర్వ జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్‌రావుకు సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త: జిల్లా విద్యార్థుల్లో శాస్త్రీయ అభిరుచిని పెంపొందించడంతో పాటు, వైజ్ఞానిక పోటీల్లో వారు అవార్డులు సాధించిన కృషికి పూర్వ జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్‌రావును డీఈఓ జి.శారద అభినందించారు. జిల్లా మొదటి సైన్స్ అధికారిగా తొమ్మిదేళ్ల పాటు ఉత్తమ సేవలందించిన రవినందన్‌రావు గత వారం న్యూఢిల్లీలో వరల్డ్ అలయెన్స్ ఆఫ్ స్కూల్ ప్రిన్సిపాల్స్ (డబ్ల్యూఏఎస్‌పీ) ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు. ఈ నేపథ్యంలో గురువారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఆయనను శాలువా, జ్ఞాపికతో సన్మానించి, గతంలో డీ ఎస్ ఓగా అందించిన సేవలను డీఈఓ కొనియాడారు. పలు జాతీయ, అంతర్జాతీయ వైజ్ఞానిక పోటీల్లో జిల్లా విద్యార్థులు సాధించిన అవార్డులను ఈ సందర్భంగా గుర్తుచేశారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ప్లానింగ్ కో ఆర్డినేటర్ సి.హెచ్. మల్లేష్ గౌడ్, సూపరింటెండెంట్లు సురేందర్, శ్రీధర్, టీపీటీయూ రాష్ట్ర నాయకులు కె.సారయ్య, ఎం.నరేష్, ఎల్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





విప్లవ యోధుల త్యాగాలను స్మరించుకుందాం

సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె. విశ్వనాథ్

నవంబర్ 1 నుంచి 9 వరకు వర్ధంతి సభలు

పెద్దపల్లి, ప్రభాతవార్త: నవంబర్ 9న ఉదయం 11 గంటలకు పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించనున్న అమరవీరుల వర్ధంతి సభకు ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె. విశ్వనాథ్ కోరారు. భూమి, భుక్తి, విముక్తి కోసం జరిగిన పోరాటాల్లో ప్రాణత్యాగం చేసిన విప్లవ యోధుల సంస్మరణార్థం ఈ సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గురువారం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కేంద్రంలో సభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె. విశ్వనాథ్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు ఎల్. భీమన్న మాట్లాడుతూ.. తెలంగాణ, నక్సల్బరి, శ్రీకాకుళం, గోదావరి లోయ, దండకారణ్య పోరాటాల్లో వేలాది మంది విప్లవకారులు ప్రాణాలర్పించారని పేర్కొన్నారు. నవంబర్‌లో అమరులైన చంద్ర పుల్లారెడ్డి, పోట్ల రామనరసయ్య, నీలం రామచంద్రయ్య, జేసీయస్ ప్రసాద్, కొండపల్లి సీతారామయ్య, నంబాల కేశవరావు, అక్కిరాజు హరగోపాల్, మల్లోజుల కోటేశ్వరరావులతో పాటు చారు మజుందార్, దేవులపల్లి వెంకటేశ్వరరావు, సత్యనారాయణ సింగ్, తరిమెల నాగిరెడ్డి, కొల్లా వెంకయ్య, మాదాల నారాయణస్వామి, పైలా వాసుదేవరావు తదితర విప్లవోద్యమ నాయకుల త్యాగాలను గుర్తుచేశారు. న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు నవంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు పెద్దపల్లి, రామగుండం, గోదావరిఖని ప్రాంతాల్లో అమరవీరుల వర్ధంతి సభలు నిర్వహిస్తున్నట్లు కె. విశ్వనాథ్ వెల్లడించారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో జరిగే సభకు ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, రాములు, సత్తయ్య, వెంకటయ్య, రాజు, లక్ష్మీనారాయణ, సంతోష్, పోషన్న తదితరులు పాల్గొన్నారు.

50 ఏళ్ల స్వర్ణోత్సవ వేడుకలకు డీసీపీకి ఆహ్వానం



పెద్దపల్లి, ప్రభాతవార్త: ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం 50 సంవత్సరాల స్వర్ణోత్సవ సభకు పెద్దపల్లి డీసీపీ బి.రామ్‌రెడ్డిని నాయకులు ఆహ్వానించారు. గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆయనను కలిసి, ఈ నెల 22న నిర్వహించే స్వర్ణోత్సవ సభకు హాజరుకావాలని కోరారు. డీసీపీ బి.రామ్‌రెడ్డిని కలిసిన వారిలో సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడిపల్లి బాపయ్య, సీనియర్ జర్నలిస్టు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర కార్యదర్శి పాలరాజేశం, కుక్క అశోక్ తదితరులు ఉన్నారు.

పెద్దపల్లి వార్త



మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త

మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన లెక్కల రామచంద్రారెడ్డి ఇటీవల అనారోగ్యం తో మృతి చెందాడు గురువారం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మృతుడు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో వారి వెంట స్థానిక సర్పంచ్ బూసి సదాశివరెడ్డి మండల మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతి రెడ్డి ఉప సర్పంచ్ లోనే సదానందం గ్రామస్తులు ఉన్నారు.



ఆకెనపల్లిలో పోచమ్మ తల్లి ఎదురుకొలుపు

గ్రామదేవతలకు వస్త్రాలంకరణ చేసిన సర్పంచ్ దంపతులు

గోదావరిఖని ,ప్రభాతవార్త: మండలం లోని ఆకెనపల్లి గ్రామంలో పోచమ్మ తల్లి ఎదురుకొలుపు కార్యక్రమం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామదేవతలైన పోచమ్మ తల్లి, బొడ్రాయి వద్ద కొలువైన భూ లక్ష్మి, మహాలక్ష్మి అమ్మవార్లకు గ్రామ సర్పంచ్ గాదె ప్రవంతి, సుధాకర్ దంపతులు ప్రత్యేక వస్త్రాలంకరణ చేయించారు. భక్తిశ్రద్ధలతో అమ్మవార్లకు అలంకరణలు సమర్పించి పూజలు నిర్వహించారు.గ్రామ ఆచార వ్యవహారాలకు ప్రాధాన్యమిస్తూ సర్పంచ్ దంపతులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. గ్రామదేవతల ఆశీస్సులతో ఆకెనపల్లి గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని వారు ఆకాంక్షించారు.

ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్టు అందుబాటులోకి

క్రీడాకారుల కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ ఆవరణ లో నిర్మించిన ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్టును త్వరలో ప్రారంభిం చనున్నట్లు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఎ. సురేష్ గురువారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. బ్యాడ్మింటన్ క్రీడాకారులకు మెరుగైన క్రీడా సదుపా యాలు అందించేందుకు ఈ కోర్టును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కోర్టులో ఆడేందుకు ఆసక్తి ఉన్నవారు రూ.1,000 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకో వాలని, నెలవారీగా మరో రూ.1,000 రుసుము చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కోచ్ పర్యవేక్షణలో బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకునే బాలబాలికలకు నెలకు రూ.800 ఫీజుగా నిర్ణయించినట్లు వివరించారు. గంటకు రూ.300 చెల్లించి బ్యాడ్మింటన్ ఆడే సదుపాయం కూడా కల్పించినట్లు తెలిపారు. ఉదయం 5:30 నుంచి 9:30 గంటల వరకు, సాయంత్రం 5:00 నుంచి 9:30 గంటల వరకు కోర్టు అందు బాటులో ఉంటుందని పేర్కొన్నారు. కోర్టును వినియోగించుకునే ప్రతి క్రీడాకారుడు బ్యాడ్మింటన్ షూస్ మాత్రమే ధరించాలని సూచించారు. రిజిస్ట్రేషన్ కోసం జిల్లా యువజన, క్రీడల శాఖ కార్యాలయం మొదటి అంతస్తులోని గది నంబర్ 232ను స్వయంగా సంప్రదించవచ్చని లేదా ఫోన్ ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఇతర వివరాల కోసం 9963960063 నంబర్‌కు ఫోన్ చేయాలని ప్రకటనలో కోరారు.

చొప్పదండి కుడి చెరువు రిజర్వాయర్ పై గత పాలకుల నిరక్ష్యం.

30 వేలకు పైగా జనాభా ఉన్న పట్టింపు లేని గత పాలకులు
టూరిజం అభివృద్ధికి అనుకూలంగా ఉన్న ఆదమరిచిన యంత్రాంగం
అలుపెరుగని పోరాటాలు చేసిన కాసింత కనికరించని గత ప్రభుత్వాలు
కెసిఆర్ హామీ ఇచ్చి పదేళ్లలో పట్టించుకోని వైనం
మంజూరైన రిజర్వాయర్ ను చిన్న గ్రామానికి మార్చిన గత పాలకులు
ప్రాధాన్యతను గుర్తించి ఐదు కోట్ల తో ప్రభుత్వానికి నివేదించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం
ఐదు దశాబ్దాల కల నెరవేరుతున్న ప్రజల చిరకాల వాం
చొప్పదండి,ప్రభాతవార్త:



ఐదు దశాబ్దాలుగా చొప్పదండి నియోజకవర్గం లోని కుడి చెరువు రిజర్వాయర్ పై ప్రజల ఆందోళనలు విస్తృతస్థాయిలో కొనసాగిన గత పాలకుల నిరక్ష్యం ఫలితంగా చొప్పదండి పట్టణ ప్రజల చిరకాల వాంఛ గుడి చెరువు రిజర్వాయర్ కలగానే మిగులుతూ వచ్చింది. చొప్పదండి మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న కాలంలోనే కుడి చెరువు రిజర్వాయర్ అంశం తెరపైకి వచ్చింది. ఈ కాలంలో స్వయంగా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మంచిర్యాల సభకు వెళ్లే సందర్భంలో చొప్పదండి పట్టణంలో కేసీఆర్ ను అప్పటి మొట్టమొదటి తెలంగాణ ఎన్నికల సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలోని పార్టీ కార్యాలయం ముందు పట్టణ ప్రజలు, నాయకులు ఆపగా పార్టీ కార్యాలయం కు వచ్చిన కెసిఆర్ ను పట్టణ ప్రజలు కుడి చెరువును రిజర్వాయర్ గా చేయాల్సిందిగా కోరారు. వెంటనే స్పందించిన కేసీఆర్ అధికారంలోకి రాగానే తప్పకుండా కుడి చెరువును రిజర్వాయర్ గా చేస్తామని హామీ ఇచ్చారు. అప్పటినుండి పలుమార్లు బి ఆర్ ఎస్ అధికారంలో ఉన్న 10 సంవత్సరాల కాలంలో కేసీఆర్ దృష్టికి తీసుకువచ్చిన కాసింతైనా కనికరం చూపించని కెసిఆర్ ప్రజలకు ఇచ్చిన హామీని పెడచెవిన పెట్టారు. బి ఆర్ ఎస్ పరిపాలన కాలంలో రిజర్వాయర్, మినీ ట్యాంక్ బండ్ ల పథకాలను ప్రవేశపెట్టడంతో చొప్పదండి పట్టణంలోని గుడి చెరువు రిజర్వాయర్ కి ఏడు కోట్ల నిధులు కూడా మంజూరు కాగా అప్పటి ఎమ్మెల్యే బొడిగ శోభ చొప్పదండిలో కాదని అతి చిన్న గ్రామమైన రేవెల్ల చెరువు మినీ ట్యాంక్ బండ్ ఏర్పాటుకై ప్రతిపాదనలు మార్చి ఆ చిన్న గ్రామానికి కేటాయించగా ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. కుడి చెరువు రిజర్వాయర్ పై అంచలంచలుగా ఉద్యమం...పట్టణంలోని కుడి చెరువును రిజర్వాయర్ గా మార్చాలంటూ గత 30 ఏళ్ల క్రితమే చిలుకునూరి సత్యనారాయణ అమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఆ సమయంలో అప్పటి మంత్రి న్యాలకొండ రామ్ కిషన్ రావు ఇచ్చిన హామీ మేరకు ఆయన అమరణ నిరాహార దీక్షను విరమించారు. ఆమె ఇచ్చారు కానీ నెరవేర్చ క పోవడంతో రిజర్వాయర్ కల గానే మిగిలిపోయింది. అప్పటినుండి సత్యనారాయణ పేరు కాస్త కుడి చెరువు సత్యనారాయణగా మారింది తప్ప సమస్య మాత్రం నెరవేరలేదు. హామీల ప్రచారం తప్ప... నెరవేరని కల కుడి చెరువు రిజర్వాయర్ పై రోజురోజుకు ప్రజల నుండి పెరుగుతున్న ఆకాంక్షను దృష్టిలో పెట్టుకొని గతంలో పలువురు ముఖ్యమంత్రి హామీలు ఇచ్చిన ఆచరణ సాధ్యం మాత్రం కాలేదు. తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి, బి ఆర్ ఎస్ ముఖ్యమంత్రి కెసిఆర్ లతోపాటు, అప్పటి బిజెపి కేంద్రమంత్రి విద్యాసాగర్ రావు లో స్వయంగా హామీలు ఇచ్చారే తప్ప నెరవేర్చకపోవడంతో ప్రజలు నిరాశ నిస్పృహలతో కొనసాగారు. మిషన్ కాకతీయను అడ్డుకున్న ప్రజలు బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో మిషన్ కాకతీయ పనులను యుద్ధ ప్రాతిపదిక మీద చేపట్టిన నేపథ్యంలో కుడి చెరువు పూడికతీత పనులను చొప్పదండి పట్టణ ప్రజలు అడ్డుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గ కేంద్రాల లోని చెరువులను మినీ ట్యాంకు బండ్ లు గా ఏర్పాటు చేయాలంటూ అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే చొప్పదండి చెరువును కాదని మారుమూల ప్రాంతంలోని చిన్న గ్రామానికి కేటాయించడానికి నిరసిస్తూ ఆందోళనలు పట్టణ ప్రజలు తీవ్రతరం చేశారు. మంత్రులను అడ్డుకున్న యువకులు అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో కేబినెట్ మంత్రిగా కొనసాగుతున్న ఈటల రాజేందర్ చొప్పదండి కుడి చెరువు మిషన్ కాకతీయ పనులను ప్రారంభించేందుకు ఏర్పాటు చేసిన సభలో ప్లే కార్డులు పట్టుకొని యువత నిరసన చేపట్టారు. వినతి పత్రం మంత్రికి ఇచ్చేందుకు వచ్చిన ముద్దం తిరుపతి తో పాటు యువతను పోలీసులు అడ్డుకొని రభసను సృష్టించారు. దీంతో అప్పటి ఎమ్మెల్యే బొడిగ శోభ ఉద్యమకారులపై తీవ్ర పదజాలాలతో ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఉద్యమం కాస్త మరింత తీవ్రతరం అయింది. టూరిజం అభివృద్ధికి అవకాశం...చొప్పదండి కుడి చెరువు రాష్ట్ర రహదారిని ఆనుకొని ఉండడంతో పాటు పై భాగము నుండి ఎస్సారెస్పీ ప్రధాన కాలువ ఉండడంతో చెరువును కాలువ నీటితో నింపడానికి అనుకూలంగా ఉంది. చెరువును రిజర్వాయర్ గా మార్చితే జలకళ పెరిగి ఏడాది పొడవునా నీటితో కలకలలాడుతుంది. దీంతో టూరిజం ను అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందని పట్టణ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. 30 వేలకు పైగా జనాభాకు తాగునీటి సౌకర్యం..పట్టణంలో 30 వేలకు పైగా జనాభా ఉండడంతో కుడి చెరువును రిజర్వాయర్ గా మార్చితే పట్టణంలోని పలు బావులలో భూగర్భజాల నీటి సామర్థం పెరిగి ఏడాది పొడుగునా మంచినీటి సౌకర్యం ఏర్పడి ప్రజలకు తాగునీటి ఇబ్బందులను తీర్చుతుంది.350 ఎకరాలకు పైగా పంటలకు సాగునీటి సౌకర్యం....చొప్పదండి కుడి చెరువును రిజర్వాయర్ గా మార్చితే దాని దిగువన 350 ఎకరాలకు పైగా వ్యవసాయం కు సంబంధించిన రైతులు వివిధ పంటలను వేసి పండించుకునేందుకు కావలసిన సాగునీటి సౌకర్యం రెండు పంటలకు కలిగి దిగుబడిను పెరిగి రైతులు లబ్ధి పొందే అవకాశం ఉంది. మూడు కోట్ల కేటాయింపు సరిపడని వైనం....ఎట్టకేలకు చొప్పదండి నియోజకవర్గ కేంద్రానికి కేటాయించనున్న మినీ ట్యాంక్ బండును నిబంధనలు మార్చి మారుమూల గ్రామానికి కేటాయించడంతో ఉద్యమం తీవ్రతరం అయిన నేపథ్యంలో గత ప్రభుత్వం తూతూ మంత్రంగా కేవలం మూడు కోట్ల రూపాయలను కేటాయించడంతో చెరువు అభివృద్ధి పనులు కొంతవరకు జరిగిన రిజర్వాయర్ కళ మాత్రం నెరవేరలేదు. రిజర్వాయర్ ప్రాధాన్యతను గుర్తించిన ఎమ్మెల్యే సత్యం....చొప్పదండి పట్టణ ప్రజల అతి ప్రధాన సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కుడి చెరువు రిజర్వాయర్ ను మార్చే క్రమంలో ఐదు కోట్ల రూపాయలతో కూడిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి నివేదించడమే కాకుండా అనుమతులు పొందేందుకు సిద్ధమయ్యారు. ప్రభుత్వం రిజర్వాయర్ కై ఐదు కోట్ల నిధులతో కూడిన అనుమతులకు సంబంధించిన జీవోను అతి త్వరగా ప్రభుత్వము నుండి మంజూరి చేయించనున్నట్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు.

విద్యార్థులకు అండగా నేనున్నాను

హాస్టల్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం
చొప్పదండి,ప్రభాతవార్త:



విద్యార్థుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పేరెంట్స్ కమిటీ చైర్మన్ సంబోజి సునీల్ చొరవ తీసుకుని సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో నెలకొన్న సమస్యలను గురువారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థులకు ఎలాంటి సమస్య వచ్చినా తాను అండగా ఉంటానని, వారి సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భరోసా ఇచ్చారు. చొప్పదండి మున్సిపల్ పరిధిలోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పేరెంట్స్ కమిటీ ఎమ్మెల్యేకు వివరించి వినతిపత్రాన్ని అందజేశారు. హాస్టల్లో డ్రైనేజీ సౌకర్యం కల్పించడం, విద్యార్థుల కోసం వేడి నీటి గీజర్లు ఏర్పాటు చేయడం, అవసరాల నిమిత్తం టెంట్ అందించడం, శాశ్వత భవనం నిర్మించాలని కమిటీ సభ్యులు కోరారు. విద్యార్థుల సమస్యలను ఓపికగా విన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వెంటనే స్పందించి, వారి సౌకర్యార్థం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. డ్రైనేజీ సమస్య పరిష్కారంతో పాటు గీజర్లు, టెంట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతామని, హాస్టల్‌కు శాశ్వత భవనం నిర్మాణానికి కూడా కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థుల సంక్షేమం, వారి భవిష్యత్తు తనకు అత్యంత ముఖ్యమని పేర్కొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు పేరెంట్స్ కమిటీ చైర్మన్ సంబోజి సునీల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ ప్రిన్సిపాల్ స్వాతి, వైస్ ప్రిన్సిపాల్ దీప్తి, పేరెంట్స్ కమిటీ సభ్యులు పిట్ట భూమయ్య, కొత్తూరి సురేష్, ఉప్పుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మత్స్య కార్మికుడు మృతి.

. ప్రభాతవార్త కొనరావుపే

రోడ్డు ప్రమాదంలో మత్స్య కార్మికుడు మృతి చెందిన సంఘటన కొనరావుపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది మండల కేంద్రానికి చెందిన కూర జలంధర్(58) అనే కార్మికుడు బుధవారం చాపల విక్రయానికి వీర్నపల్లి మండల కేంద్రానికి వెళ్ళాడు అక్కడ నుండి తిరిగి వస్తుండగా కారు ఢీకొని గాయాలయ్యాయి వెంటనే ఆయనను హాస్పిటల్ కు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు మృతునికి భార్య వజ్రమ్మ ఇద్దరు కుమారులు ఉన్నారు మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మండల మత్స్య కార్మికుల సంఘం అధ్యక్షుడు కూర బాబు కోరారు

చొప్పదండి వార్త

టెన్త్ విద్యార్థులకు రెండోసారి అండగా నిలిచిన కేంద్రమంత్రి సంజయ్

మల్యాల, ప్రభాతవార్త:



కరీంనగర్ పార్లమెంటు సభ్యులు ,కేంద్ర మంత్రి బండి సంజయ్ పార్లమెంట్ పరిధిలోని ఐదు జిల్లాల్లో గత సంవత్సరం టెన్త్ విద్యార్థులకు ఫీజును చెల్లించిన విధంగానే ఈ సంవత్సరం కూడా టెన్త్ పరీక్ష ఫీజులను చెల్లిస్తానని పేర్కొని వారికి అండగా ఉండడం అభినందనీయమని మల్యాల మాజీ ఎంపిటిసి రాచర్ల రమేష్ అన్నారు, కేంద్ర మంత్రి సంజయ్ ఒకవైపు అభివృద్ధితో పాటు మరోవైపు విద్యాభివృద్ధికి విద్యార్థులకు పరీక్ష ఫీజులు చెల్లించి అండగా నిలుస్తున్నారని, అంతేకాకుండా ప్రధాని మోడీ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ల ను కూడా పంపిణీ చేశారని ఆయన తెలిపారు, తాజాగా, కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని, 5 జిల్లాలలో 10వేల 959 టెన్త్ విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందన్నారు, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు చేయూత అందిస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్ కి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు,

అభినందనీయమైన భూదానంగ్రామైక్య సంఘానికి భూమి దానం

చొప్పదండి,ప్రభాతవార్త



:తన తల్లిదండ్రులైన కీర్తిశేషులు చెన్నమాధవుని శేషగిరి రాజు, రాధమ్మ ల పవిత్ర స్మృతికి గుర్తుగా చెన్నమాదవుని పవనసుత రాజు వేణుగోపాల స్వామి గ్రామైక్య సంఘం భవన నిర్మాణం నిమిత్తం విలువైన భూమిని గురువారం దానం చేయడం ఎంతో అభినందనీయం అని సర్పంచ్ కాసు వేణుగోపాల్ రాజు, గ్రామ ప్రజలు పేర్కొన్నారు.సామాజిక సేవాభావంతో, తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గ్రామ సమాజానికి ఉపయోగపడే విధంగా భూమిని అందించడం వారి ఔదార్యానికి, సేవానిరతికి నిదర్శనం.ఈ మహత్తరమైన భూదానానికి పవనసుత రాజు కి వేణుగోపాల స్వామి గ్రామైక్య సంఘం పక్షాన కృతజ్ఞతలు, ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.

చతుర్వేద పరీక్షల్లో ఆత్మకూర్ విద్యార్థి ప్రతిభ

రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా రజత పతకం అందుకున్న
మునుగోటి షణ్ముఖ శర్మ
మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త



:శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేద పాఠశాల విద్యార్థులు యాదగిరిగుట్టలోని తెలంగాణ ప్రాంతీయ చతుర్వేద పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జయపత్రికలు సాధించారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ పరీక్షలను శ్రీ జనార్దనానంద స్వామి సంస్మృతి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించగా, వేద పాఠశాలలో నాలుగు వేదాలను అభ్యసిస్తున్న విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.ఈ పరీక్షల్లో సామవేదం పూర్వభాగం (మూలాంతం) విభాగంలో వేద పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత సాధించారు. వీరిలో మెట్ పల్లి మండలం ఆత్మకూర్ గ్రామానికి చెందిన మునుగోటి షణ్ముఖ శర్మ ఉత్తమ శ్రేణిలో జయపత్రిక సాధించడంతో పాటు రజత పతకానికి ఎంపికయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల చేతుల మీదుగా షణ్ముఖ శర్మ రజత పతకాన్ని అందుకున్నారు. వేద విద్యలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందడం పట్ల షణ్ముఖ శర్మ తల్లిదండ్రులు మునుగోటి రవి శర్మస్రవంతి అలాగే ఆత్మకూర్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థిని అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

రైతు సంక్షేమం, పేదల అభ్యున్నతే ప్రజా ప్రభుత్వ లక్ష్యం:

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తడగొండ, అనంతపల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం
బోయినపల్లి రైతు వేదికలో కల్యాణలక్ష్మి , షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
112 మంది లబ్ధిదారులకు రూ. 65.62 లక్షల విలువైన సహాయం అందజే

బోయిన్ పల్లి ప్రభాత వార్త



రైతన్నల సంక్షేమానికి, పేద ప్రజల ఆర్థిక భరోసాకు ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం స్పష్టం చేశారు. గురువారం ఆయన బోయినపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా తడగొండ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు, ఆ తర్వాత అనంతపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం బోయినపల్లిలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో కల్యాణలక్ష్మి , షాదీ ముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి (దిలీపినీ) చెక్కులను లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. రైతులు ఎవరూ దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరతో పాటు ప్రభుత్వం అందించే బోనస్‌ను పొందాలని పిలుపునిచ్చారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తూకం, గన్నీ బ్యాగులు, రవాణా విషయంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ముదిగంటి సురేందర్ రెడ్డి,వన్నెల రమణా రెడ్డి,ఏనుగుల కనకయ్య, జంగం అంజయ్య,సువీన్ యాదవ్ ,వినోద్ రెడ్డి ,వంశీ, ఉపేందర్,ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, సొసైటీ చైర్మన్లు, మండల స్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయానికి ఎకరం

మార్కెట్ యార్డులో స్థలం కేటాయింపు..
ఏకగ్రీవంగా తీర్మానంమరిపెల్లి మార్కెట్ అభివృద్ధికి రూ.3.94 కోట్ల నిధులు మంజూరు

వేములవాడ రూరల్ ప్రభాత వార్త



వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సాధారణ సమావేశం గురువారం చైర్మన్ రొండి రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కార్యదర్శి సరోజన, పాలకవర్గ డైరెక్టర్లు పాల్గొన్నారు.సమావేశంలో వేములవాడ రూరల్ మండల నూతన తహశీల్దార్ కార్యాలయ నిర్మాణం కోసం మార్కెట్ కమిటీ యార్డులో ఎకరం స్థలాన్ని కేటాయిస్తూ పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు చైర్మన్ రొండి రాజు వెల్లడించారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.గతంలో మార్కెట్ కమిటీకి సొంత స్థలం లేని విషయాన్ని గుర్తించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో కలెక్టర్ ద్వారా మరిపెల్లి గ్రామంలో 12 ఎకరాల స్థలాన్ని కేటాయించేలా కృషి చేశారని చైర్మన్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో మరిపెల్లి మార్కెట్ అభివృద్ధికి రూ.3 కోట్ల 94 లక్షల 40 వేల నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు.అదేవిధంగా మరిపెల్లిలో రైతు విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు 40 ఎకరాలు, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం గోశాల నిర్మాణానికి మరో 40 ఎకరాలు కేటాయించినట్లు తెలిపారు. పదేళ్లుగా నిలిచిపోయిన మరిపెల్లి రిజర్వాయర్ పనులు పునఃప్రారంభమై ఇప్పటికే 75 శాతం పూర్తయ్యాయని వివరించారు. వేములవాడ దేవస్థానం సమగ్ర అభివృద్ధికి సుమారు రూ.250 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు.తమ రెండేళ్ల పాలనలో ఇప్పటివరకు పది పాలకవర్గ సమావేశాలు నిర్వహించుకున్నామని, మార్కెట్ కమిటీ కార్యకలాపాలకు సహకరిస్తున్న రైతులు, అధికారులు, సిబ్బందికి చైర్మన్ రొండి రాజు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సిబ్బంది

పాఠ్యాంశాలు నిత్యం సాధన చేయాలి

ప్రణాళిక ప్రకారం చదవాలి
జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

ప్రభాత వార్త కోనరావుపేట



విద్యార్థులు అన్ని పాఠ్యాంశాలు నిత్యం సాధన చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు.కోనరావుపేట మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యాలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రిజిస్టర్ పరిశీలించారు. కిచెన్ లో మెనూ చార్ట్ పరిశీలించి.. దానికి అనుగుణంగా భోజన పదార్థాలు సిద్ధం చేస్తుండగా, తనిఖీ చేశారు. కూరగాయలు, బియ్యం, పప్పుల నాణ్యత పరిశీలించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఒక ప్రణాళిక ప్రకారం అన్ని పాఠ్యాంశాలను చదవడం, రాయడం సాధన చేయాలని పేర్కొన్నారు. దీంతో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. తాము అనుకున్న లక్ష్యం చేరుకోవాలని ఆకాంక్షించారు. ఏదైనా ఉద్యోగం, స్వయంఉపాధిలోస్థిరపడాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు .కార్యక్రమంలో తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ స్నిగ్ధ, జీ సీ డీ ఓ పద్మజ తదితరులు ఉన్నారు.

మున్సిపల్ విలీన గ్రామాల కూలీలకు ఉపాధి హామీ వర్తింపజేయాలి

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గురజాల శ్రీధర్
నవంబర్ 6 చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి: తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

వేములవాడ టౌన్, ప్రభాతవార్త



వేములవాడ మునిసిపల్ లో కొత్తగా విలీనమైన నాంపల్లి లో గురువారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 6న నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించిన ప్రచార కరపత్రాలను సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు, జిల్లా కార్యదర్శి గురిజాల శ్రీధర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గురిజాల శ్రీధర్ మాట్లాడుతూ, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని నిరుద్యోగ యువత, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించడంలో తీవ్ర నిరక్ష్యం వహిస్తున్నాయని మండిపడ్డారు. ముఖ్యంగా మున్సిపాలిటీల్లో విలీనమైన గ్రామాల్లో వ్యవసాయ భూములు తగ్గిపోయి, మరోవైపు పట్టణ ఉపాధి పథకాలు అమల్లోకి రాక కూలీలు, నిరుద్యోగ యువత తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విలీన గ్రామాల పరిధిలో ఉన్న పట్టణ ప్రాంత ప్రజలకు, నిరుద్యోగ యువతకు మరియు మహిళలకు జాతీయ ఉపాధి హామీ పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి కనీసం 200 రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధి హామీ రోజువారీ వేతనాన్ని రూ. 800 వరకు పెంచాలని స్పష్టం చేశారు.వేములవాడ, సిరిసిల్ల మున్సిపాలిటీలలో విలీనమైన గ్రామాలలోని నిరుద్యోగ యువత, మహిళలు, వ్యవసాయ కూలీలు తమ న్యాయమైన హక్కుల సాధన కోసం నవంబర్ 6న చేపట్టే చలో హైదరాబాద్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

వేములవాడ వార్త

సోషల్ మీడియాలో అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

షీ టీమ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు
చందుర్తి: ప్రభాతవార్త



సోషల్ మీడియాలో అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని షీ టీమ్ సభ్యులు విద్యార్థినిలకు గురువారం అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు జిల్లా షీ టీమ్ సభ్యులు చందుర్తి మండలం లో మర్రిగడ్డ. మూడపల్లి ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కల్పించారు. గుడ్ టచ్.బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో చట్టం, సైబర్ క్రైమ్ ,(1930), ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్ (ఈ ఆర్ ఎస్ ఎస్) 112 , టీ సేఫ్ , షీ టీమ్ సేవలు, మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా వేధింపులకు గురైతే నిర్భయంగా షీ టీమ్ నెంబర్ 87126 56425 కు ఫిర్యాదు చేయాలని,నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు.సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులకు స్పందించకూడదని,గుర్తు తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవొద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐ ప్రమీల, రవి. సిబ్బంది , శీలత, శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు నల్లగొండ భూమయ్య కు ఘన నివాళి

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం లోని బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లగొండ భూమయ్య అకాల మరణం చెందారు.విషయం తెలుసున్న మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ హాజరై నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బి ఆర్ ఎస్ నాయకులు శంకర్ ,రాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

ధ్వజస్తంభ ప్రతిష్టాపనలో పాల్గొన్న విప్ ఆది శ్రీనివాస్.



.వేములవాడ ప్రభాత వార్త:

పట్టణ పరిధిలోని నాంపల్లిలో శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో నిర్వహించిన ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు సంప్రదాయాలు, సంస్కృతిని భావితరాలకు అందించడంలో కీలకమని ఆయన పేర్కొన్నారు.

మండల పరిషత్ లో వి బి గ్రామ్ పై శిక్షణ

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండల కార్యాలయం లో వి బి గ్రామ్ పనులపై మేట్ లకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఏ శ్రీధర్ , ఏ పి ఓ సబిత, ఈ సి అర్షద్, టి ఏ మహేష్ ప్రవీణ్ 23 గ్రామాలలో ఎఫ్ ఏ.మేట్ లు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్

మంథని ప్రభాతవార్త

:మంథని మున్సిపల్ పరిధిలోని అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణంలోని రేషన్ డీలర్ గుండా ధనలక్ష్మి రేషన్ షాపు పరిధిలోని లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పాలకవర్గ సభ్యులు మారుపాక నిహారిక, లైశెట్టి రజిత , ఎల్లెంకి వంశీధర్ తో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతన రేషన్ కార్డులతో పాటు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తోందని తెలిపారు. రేషన్ కార్డుల మంజూరు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో భరోసానిస్తుందని పేర్కొన్నారు. రేషన్ కార్డుల ద్వారా ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పింఛన్లు తదితర ప్రభుత్వ



సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. రాష్ట్ర ఐటీ, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో అర్హులైన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.గతంలో పేద ప్రజలకు సన్నబియ్యం అందుబాటులో ఉండేది కాదని, ప్రస్తుతం ప్రజాపాలన ప్రభుత్వం లో పేదలకు సన్నబియ్యం పంపిణీ చేయడం ద్వారా ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన ఆహారం అందించే కార్యక్రమం అమలవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు జంభోజు సమ్మయ్య, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోండి

పర్సనల్ విభాగాధిపతి ఎండి ఆసిఫ్

రామగిరి ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా అన్ని సంస్థల పెన్షనర్లలో డిజిటల్ సాధికారత పెంపు కొరకు నిర్వహిస్తున్న డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ క్యాంపెయిన్ 5.0 లో భాగంగా రామగుండం 3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా లో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు ఈనెల 09, 10 తేదీలలో రెండు రోజుల పాటు జి.ఎం ఆఫీస్ ముందు గల సెక్యూరిటీ కార్యాలయ ఆవరణ లో కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ గోదావరిఖని శాఖ, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ రామగుండం 3,



అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల సౌజన్యంతో నిర్వహిస్తున్న పెన్షనర్ల లైఫ్ సర్టిఫికెట్ (డీలిది) సమర్పించడం కోసం నిర్వహిస్తున్న క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని, సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు తమ పెన్షన్ పొందుటకు, వారి వారి వార్షిక జీవిత ధ్రువీకరణ పత్రాలను(లైఫ్ సర్టిఫికెట్) ను డిజిటల్ రూపంలో సమర్పించుటకై సంబంధిత ధ్రువపత్రాలు (ఆధార్ కార్డ్, బ్యాంకు పాస్ బుక్, పి.పి.ఓ నంబర్ కాపీ, ఆదార్ లింక్ట్ మొబైల్ నెంబర్) వెంట తీసుకొని రావాలని రామగుండం 3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా పర్సనల్ విభాగాధిపతి యండి.ఆసిఫ్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

బీజేపీ ఓబీసీ మోర్చా పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా బోయిని నారాయణ నియామకం

మంథని ప్రభాతవార్త:

బీజేపీ ఓబీసీ మోర్చా పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా మంథని నియోజకవర్గానికి చెందిన బోయిని నారాయణ నియమితులయ్యారు. ఓబీసీ మోర్చా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు శాతరాజు రమేష్ ఆయనను ఈ పదవికి గురువారం నియమించారు. ఈ సందర్భంగా బోయిని నారాయణ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన తెలంగాణ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గందమల్ల ఆనంద్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ



సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు కొండపాక సత్యప్రకాష్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడుగు కృష్ణ, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు శాతరాజు రమేష్, బీజేపీ సీనియర్ నాయకులు మొలుమూరి శ్రీనివాస్, మంథని నియోజకవర్గ బీజేపీ కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, మంథని నియోజకవర్గంలో ఓబీసీ మోర్చాను మరింత బలోపేతం చేస్తానని ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వం నుండి రావలసిన 60 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి

నూతన గనులు తీసుకురావడంలో ఏఐటీయూసీ పాత్ర కీలకం

ఏఐటియుసి అధ్యక్షుడు సీతారామయ్య

రామగిరి ప్రభాతవార్త

ప్రభుత్వం నుండి రావాల్సిన 60 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని, అలాగే నూతన గనులు తీసుకురావడంలో ఏఐటీయూసీ పాత్ర కీలకమని ఏఐటియుసి అధ్యక్షుడువాసిరెడ్డి సీతారామయ్య అన్నారు.గురువారం రామగుండం ఆర్ జి త్రీ ఓ సి వన్ లో పిట్ సెక్రటరీ డిటి రావు ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య తో పాటు,డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వైవి రావు, వైస్ ప్రెసిడెంట్ బండారి క్రాంతి , బ్రాంచ్ సెక్రటరీ ఎంఆర్సి రెడ్డి , హాజరై సభను ఉద్దేశించి సీతారామయ్య మాట్లాడుతూ యూనియన్ గెలిచినా వెంటనే లో నూతన గనులు తీసుకరావడం లో యూనియన్ కీలక పాత్ర పోషించిందని తెలిపారు.మెడికల్



అన్ఫిట్ అయిన డిపెండెంట్ వారసులకు మెడికల్ ఫిట్ అయిన ఉన్న పిల్లలకు సుమారు 150 కి ఉద్యోగాలు ఇవ్వాలని మెషినరీ కి సంబంధించిన స్పేర్ పార్ట్స్ లేక కార్మికులు ఇబ్బంది పడుతున్నారని వివరించారు.స్వంతింటి పథకంతో పాటు ఆర్ఎల్ సి సమక్షంలో జరిగిన అగ్రిమెంట్ ఒప్పందాలను వివరించారు.ఈ సందర్భంగా ఏఐటియుసి ఘనత ను వివరించిన సీతారామయ్య ఆకర్షతులైన మహిళా కార్మికులు యూనియన్ లో చేరారు. ఈ కార్యక్రమం లో ఏ ఎల్ పి పిట్ సెక్రటరీ గంగాధర్ సిహెచ్ పి పిట్ సెక్రటరీ గంధం శ్రీనివాస్, ఓసిపి వన్ అసిస్టెంట్ పిట్ సెక్రటరీ మల్లేష్, నక్క రమేష్, మరియు షిఫ్ట్ సెక్రటరీలు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, యూనియన్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర

మానకొండూర్ మార్కెట్ చైర్మన్ రేవల్లి రాజలింగం

మానకొండూర్,, ప్రభాతవార్త:

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రేవల్లి రాజలింగం అన్నారు. గురువారం మానకొండూరు మండలం ఈదుల్లగట్టేపల్లి గ్రామంలో ఖిహాకాఖి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రేవెల్లి రాజలింగం, వైస్ చైర్మన్ రేమిడి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ రాజలింగం మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఒక క్వింటాల్ కు ఏగ్రేడ్ రూ. 2461/, బిగ్రేడ్ రూ. 2441/ మద్దతు ధర ప్రభుత్వం అందజేస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం తేమ శాతం లేకుండా సరిగ్గా ఆరి ఉండేలా, తాలు చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలని ఆయన కోరారు. నిబంధనల ప్రకారం ఎలాంటి



అధిక తూకం లేకుండా బస్తాకు 40 కిలోల 600 గ్రాముల చొప్పున మాత్రమే తూకం వేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. రైతులెవరూ తొందరపడి దళారులకు అమ్ముకోవద్దని, ప్రభుత్వం రైతుల సౌకర్యం కోసం గ్రామ గ్రామాన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగినన్ని టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, అధికారులు అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మీసా సత్యనారాయణ, హాకా జిల్లా అధికారి కృష్ణయ్య,మానకొండూర్ సొసైటీ అధ్యక్షులు నాగిశెట్టి రాజయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెలు,రామినేని రమణ,దూలం వీరస్వామి గౌడ్, అశోక్, రామాంజనేయులు, ముక్కెర సతీష్,చిరంజీవి,బండి సమ్మయ్య, బందెల మహేందర్, మట్టెపల్లి ఆంజనేయులు, బెడద ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు,రైతులు పాల్గొన్నారు...



రోడ్లపై ధాన్యం ఆరబెడితే కేసులు నమోదు చేస్తాం

ముత్తారం ఎస్ ఐ ఎన్. రవికుమార్

రైతులు కల్లాలు, సొంత స్థలాలను వినియోగించుకోవాలని సూచన

ముత్తారం, ప్రభాతవార్త:



రహదారులపై ధాన్యం ఆరబెట్టి వాహనదారుల ప్రాణాలకు ప్రమాదం కలిగించే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని ముత్తారం ఎస్ ఐ ఎన్. రవికుమార్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టేందుకు రోడ్లను ఉపయోగించకుండా కల్లాలు, తమ సొంత స్థలాలను వినియోగించుకోవాలని సూచించారు. రహదారులపై ధాన్యం ఉండటం వల్ల వాహనాలు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు ప్రమాదం పొంచి ఉంటుందని వివరించారు. రోడ్డు భద్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగించే నిరక్ష్యపూరిత చర్యలను సహించబోమని స్పష్టం చేశారు. ప్రమాదాల నివారణ కోసం రైతులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

పీఎస్ఎస్ ఫైర్ వర్క్స్ ప్రారంభించిన సర్పంచులు

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలంలోని బేగంపేట ఎక్స్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన పీఎస్ఎస్ ఫైర్ వర్క్స్ (శీళీళీ స్ట్రీ జ్ఞ్ఞ్ఞు) దుకాణాన్ని గురువారం రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు, లద్నాపూర్ గ్రామ సర్పంచ్ వనం రామచంద్రరావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నూతనంగా ఏర్పాటు చేసిన వ్యాపారం అభివృద్ధి చెందాలని, నిర్వాహకులు మంచి పేరు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెల్లి కొమురయ్య గౌడ్, బండారి సదానందం, పుల్లెల సతీష్, బీవీ స్వామి గౌడ్, గిరవెన రాములు, బండ గోపాల్, సంధవెన కుమార్, కట్టెకోల మల్లేష్, గిరవెన రాకేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

రత్నాపూర్ లో పోచమ్మ జోగు ప్రారంభం



రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో గురువారం సాయంత్రం పోచమ్మ జోగు ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఈ నెల 11,12వ తేదీలలో రత్నాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలో పోచమ్మ కొలుపు ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. మొదట గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు ఇంటికి వెళ్లి జోగు కార్యక్రమం ప్రారంభించారు. సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు రూ.3016/ జోగు కింద చెల్లించడం జరిగింది. గ్రామీణ తెలంగాణ సంస్కృతిలో, ఆచారాలలో పోచమ్మ జోగు (జోగమ్మ) ప్రక్రియ అత్యంత విశిష్టమైనది, భక్తిభావంతో కూడుకున్నది. ముఖ్యంగా బోనాలు, జాతరల సమయంలో గ్రామాన్ని చల్లగా చూడాలని, ఎలాంటి అరిష్టాలు రాకుండా కాపాడాలని పోచమ్మ తల్లిని వేడుకుంటూ ఈ జోగు ప్రక్రియను నిర్వహించారు.

కార్యకర్త పాడె మోసిన మంత్రి అడ్లూరి

పెగడపల్లి, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని మంత్రి లక్ష్మ ణ్ కుమార్ పేర్కొన్నారు. పార్టీకి అంకితభావంతో పనిచేసిన కార్యకర్త మృతిచెందడంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. పెగడపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు వడ్లూరి ప్రవీణ్‌కుమార్ అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలుసుకున్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్‌కుమార్ ఆయనకు తుది నివాళులర్పించారు.ప్రవీణ్‌కుమార్ పార్థివదేహానికి పూలమాల వేసి , కాంగ్రెస్ జెండాను కప్పి ఘనంగా నివాళులర్పించిన మంత్రి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తను కోల్పోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.అనంతరం నిర్వహించిన అంతిమయాత్రలో మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్‌కుమార్ స్వయంగా పాల్గొని ప్రవీణ్‌కుమార్ పాడెను మోశారు. అంత్యక్రియలు, దహన సంస్కారాల కార్యక్రమంలోనూ పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. ఒక పార్టీ కార్యకర్తకు



మంత్రి స్వయంగా పాడె మోయడం అక్కడున్న వారిని భావోద్వేగానికి గురిచేసింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గజ్జెల స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కడారి తిరుపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, నాయకులు ఓరుగల శ్రీనివాస్, చాట్ల విజయభాస్కర్, సంధి మల్లారెడ్డి, సత్తిరెడ్డి, ఉప సర్పంచ్ బత్తుల ప్రదీప్, ధనాల సురేష్, వంశీధర్ రావు, తడగొండ తిరుపతి, చెట్ల కిషన్, కుంచె రాజేందర్, దీకొండ మహేందర్,కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ప్రవీణ్‌కుమార్‌కు నివాళులర్పించారు.

రాష్ట్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది

మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్.

ధర్మపురి, ప్రభాతవార్త:

రాష్ట్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మండలం నేరెళ్లలో బుధవారం గ్రామ సర్పంచ్ కాసారపు బాలగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మంత్రి లక్ష్మ ణ్ కుమార్ వారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నమ్మకంతోనే ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ స్వాగతం పలుకుతున్నామని అన్నారు. గత బీఆర్ఎస్



ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

పశుసంపద అభివృద్ధికి రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహం

వి.బి.గ్రామ్‌జీ పథకం కింద పశువుల షెడ్లు, మేకల షెడ్లు, కోళ్ల పెంపక కేంద్రాల ఏర్పాటుకు అవకాశం

పెగడపల్లి, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లో పశుసంపద ఆధారిత జీవనోపాధిని బలోపేతం చేయడంతో పాటు రైతుల ఆదాయం పెంపొందించేందుకు ప్రభుత్వం వి.బి. గ్రామ్‌జీ పథకం కింద వివిధ పశుసంవర్ధక అభివృద్ధి పనులకు అవకాశం కల్పిస్తున్నట్లు పెగడపల్లి మండలం పశువైద్యురాలు హేమలత తెలిపారు. ఈ పథకం ద్వారా గ్రామాల్లో అర్హులైన రైతులు పశువుల పెంపకానికి అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రతి గ్రామం నుంచి ఐదుగురు రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ పథకం కింద పశువుల షెడ్లు, మేకల షెడ్లు, పందుల షెడ్లు, కోళ్ల పెంపక కేంద్రాలు, పశువుల మేత నిల్వకు అవసరమైన సదుపాయాలు, ఇతర పశుసంవర్ధక సంబంధిత పనులు చేపట్టేందుకు అవకాశం ఉంటుంది. పశుపోషణను ఉపాధి మార్గంగా ఎంచుకున్న రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఆసక్తి గల రైతులు తమ గ్రామ పంచాయతీ ద్వారా ప్రతిపాదనలు సమర్పించాలి. గ్రామస్థాయిలో పరిశీలన అనంతరం మండల స్థాయిలో ఎంపీడీఓ కార్యాలయం ద్వారా ప్రతిపాదనలు పరిశీలిస్తారు. అనంతరం జిల్లా స్థాయిలో సంబంధిత అధికారులు పరిశీలించి అర్హత ఆధారంగా ఆమోదం తెలుపుతారు.ఈ పథకంలో ముఖ్యంగా రైతులు గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే.. మొదట రైతుకు పనికి సంబంధించిన మంజూరు ఉత్తర్వులు వస్తాయి. ఆ తర్వాత రైతు తన ఖర్చులతో మంజూరైన పనులను చేపట్టాలి. పనులు పూర్తయ్యాక ఖర్చులకు సంబంధించిన బిల్లులు, అవసరమైన ఆధారాలను అధికారులకు సమర్పించాలి. వాటిని పరిశీలించిన అనంతరం మొత్తాన్ని రైతు ఖాతాకు చెల్లిస్తారు. అంటే ముందుగా మంజూరు పొందిన తర్వాతే పనులు ప్రారంభించి, ఖర్చు చేసిన మొత్తానికి బిల్లుల ఆధారంగా నిధులు పొందాల్సి ఉంటుంది.రైతులు తమ గ్రామ పంచాయతీ కార్యదర్శి, పశువైద్యాధికారి , ఎంపీడీఓ కార్యాలయాన్ని సంప్రదించి అర్హతలు, దరఖాస్తు విధానం, అవసరమైన పత్రాలు, నిధుల పరిమితి తదితర వివరాలు తెలుసుకోవాలని పశువైద్యురాలు హేమలత సూచించారు. గ్రామానికి ఐదుగురు రైతుల చొప్పున అవకాశం ఉన్నందున ఆసక్తి గల పశుపోషకులు ముందుకు రావాలని కోరారు.

పుష్కరాల కోసం అభివృద్ధి పనులు ప్రారంభం

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి పట్టణంలో రూ.13 కోట్ల నిధులతో చేపట్టనున్న రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ పైప్‌లైన్ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి మ్మ బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ తో కలిసి ప్రారంభించారు. 2027 గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఈ పనులు చేపట్టినట్టు పేర్కొన్నారు.ఎన్‌హెచ్63 నుంచి ప్రభుత్వ ఆసుపత్రి మీదుగా హరిత హోటల్ వరకు, పుష్కర కాలనీ నుంచి శ్మశానవాటిక మీదుగా హరిత హోటల్ వరకు రోడ్లు నిర్మించడం జరుగుతుందని,అలాగే పెట్రోల్ బంక్ నుంచి అయ్యప్పస్వామి ఆలయం, కమలాపూర్ రోడ్డు, దుర్గాకాలనీ వరకు డ్రైనేజీ పైప్‌లైన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.మంత్రి



అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పుష్కరాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిందని వారు పేర్కొన్నారు. పట్టణంలోని 15 వార్డుల్లో పుష్కరాలకు అవసరమైన అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చిలుముల లక్ష్మ ణ్, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి జీవన్‌రెడ్డి

గొల్లపల్లి, నవంబర్ 5 (ప్రభాతవార్త)

:జగిత్యాల బ్రాంచ్ ఎల్ఐసీ యూనియన్ అధ్యక్షులు ఏనుగుర్తి వెంకటస్వామి తల్లి రామవ్వ పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో గురువారం శంకర్రావుపేటలోని వారి నివాసానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్‌రెడ్డి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా రామవ్వ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలన్నారు.ఈ పరామర్శ కార్యక్రమంలో తాండ్ర సురేందర్



(న్యాయవాది), సర్పంచ్ గోలి గంగారెడ్డి, మాజీ సర్పంచులు గంగరాజం, నేరెళ్ల గంగారెడ్డి, బలభక్తుల కిషన్, మాజీ ఎంపీటీసీ భీమా సత్తన్న, ఉప సర్పంచ్ రాజేందర్‌రెడ్డి, నేరెళ్ల రాజిరెడ్డి, ఆవారి చందు, గాజుల నగేష్, సరసాని చుక్కారెడ్డి, రాజమోళి, గడ్డం అనిల్‌రెడ్డి, ఎన్నిగంటి తిరుపతి తదితర నాయకులు పాల్గొన్నారు.



సిరికొండ ఆరోగ్య ఉపకేంద్రాన్ని తనిఖీ

డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ఎన్. శ్రీనివాస్

బుగ్గారం ప్రభాతవార్త



బుగ్గారం మండలంలోని సిరికొండ ఆరోగ్య ఉపకేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ఎన్. శ్రీనివాస్ గురువారం రోజున తనిఖీ చేశారు.ఈ తనిఖీలో భాగంగా ఆరోగ్య ఉపకేంద్రంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను, వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. రక్తపోటు పరీక్షలు, చికిత్స మధుమేహం పరీక్షలు, ఫాలోఅప్ క్షయవ్యాధి గుర్తింపు, చికిత్స కార్యక్రమం కుష్ఠువ్యాధి గుర్తింపు, చికిత్స సేవలుఅసంక్రమిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించి, ప్రజలకు అందుతున్న వివిధ ఆరోగ్య సేవల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అలాగే ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరు, రోగుల గుర్తింపు, చికిత్స, ఫాలోఅప్ సేవలు మరియు రికార్డుల నిర్వహణకు సంబంధించిన వివరాలను పరిశీలించారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, అన్ని ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని, రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సిబ్బందికి సూచించారు.

ఇంకుడు గుంతల నిర్మాణానికి మార్కింగ్

పెగడపల్లి, ప్రభాతవార్త:



పెగడపల్లి మండలంలోని కేచులాటపల్లి గ్రామంలో వి.బి.జి. రామ్ జీ పథకంలో భాగంగా ఇంకుడు గుంతల నిర్మాణం కోసం గురువారం మార్కింగ్ నిర్వహించారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకించి భూగర్భ జలాలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టనున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాచకొండ ఆనంద్ కుమార్, ఉపసర్పంచ్ ఈరు కనకయ్య, వార్డు సభ్యులు ఇరుగురాల అజయ్, ఎగుర్ల మమత, పెద్ది లావణ్య, తోట్ల మమత, పంచాయతీ కార్యదర్శి రజినీకుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ లక్షి మ్మ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పశువులకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ ప్రారంభం

పెగడపల్లి, ప్రభాతవార్త:



పశువుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా నందగిరి గ్రామంలో గేదెలు, దూడలకు ఉచితంగా నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం సర్పంచ్ ధనియాల రజిత సురేష్ ప్రారంభించారు. పశువులకు నట్టల సమస్య లేకుండా చూడటం ద్వారా వాటి ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు పాల ఉత్పత్తి పెంపునకు దోహదపడుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పశుపోషకులు ఈ ఉచిత మందుల పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తౌటు శేఖర్, వార్డు సభ్యుడు మారంపల్లి శంకర్, పంచాయతీ కార్యదర్శి కిరణ్, పశువైద్య సిబ్బంది, గోపాలమిత్ర జూనీ పాషా, కరీంనగర్ డెయిరీ అధ్యక్షుడు నా రెడ్డి రాజిరెడ్డి, పశుపోషకులు గోపు గోపాల్‌రెడ్డి, చిట్టిరెడ్డి మహేందర్‌రెడ్డి, పటేల్ రవీందర్‌రెడ్డి, నా రెడ్డి దాచుపల్లి, మల్లారెడ్డి, కరుణాకర్‌రెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్య సేవలపై గర్భిణులకు నమ్మకం కల్పించాలి

కలెక్టర్ కోయ శ్రీ హర్ష .. ప్రసవాల పెంపునకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల శాతాన్ని 70కి పెంచేలా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో 50 శాతం ప్రసవాలు జరుగుతున్నాయని, ఈ సంఖ్యను పెంచేందుకు గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉన్న సదుపాయాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సంబంధిత వైద్యాధి కారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ.. ఆశా కార్యకర్తలు గర్భిణుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ నిరంతర పర్యవేక్షణ, ఫాలోఅప్ చేపట్టాలన్నారు. ప్రతి గర్భిణికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో లభించే వైద్య పరీక్షలు, చికిత్సలు, ప్రసవ సదుపాయాల గురించి వివరించి ప్రభుత్వ వైద్య సేవలను పొందేలా ప్రోత్సహించాలని తెలిపారు. పెద్దపల్లి మాతా శిశు సంరక్షణ ఆసుపత్రిలో నెలకు కనీసం 300 ప్రసవాలు, గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నెలకు కనీసం 200 ప్రసవాలు జరిగేలా అవసరమైన ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. గర్భిణులకు అవసరమైన సేవలు సకాలంలో అందించడంతో పాటు అందుబా టులో ఉన్న వైద్య సదుపాయాలను పూర్తిస్థాయిలో ఉపయోగిం చుకోవాలని, నాణ్యమైన వైద్యం అందించి ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో విశ్వాసం పెంచాలని అన్నారు. మరోవైపు, జాతీయస్థాయి ఎయిడ్స్ నురక్షిత కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ప్రథమ స్థానాన్ని సాధించినందుకు లభించిన అవార్డుల నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సంబంధిత వైద్య సిబ్బందిని తన ఛాంబర్‌లో కలెక్టర్ అభినందించారు. జిల్లాకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన వారి కృషిని ప్రశంసించి, ఇదే ఉత్సాహంతో భవిష్యత్తులోనూ వైద్య ఆరోగ్యశాఖ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచిం చారు. ఈ సమీక్షలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్, ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.

జాతీయ ఆర్చరీ పోటీలకు యశ్వంత్..

ఎస్‌జీఎఫ్ అండర్19 పోటీల్లో ప్రతిభ..
తెలంగాణ జట్టు తరఫున ప్రాతినిధ్యం



సుల్తానాబాద్, ప్రభాతవార్త: జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి టి. యశ్వంత్ ఎంపికయ్యాడు. మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేటలోని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో తెలంగాణ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన అండర్19 ఇంటర్ డిస్ట్రిక్ట్ ఆర్చరీ పోటీలు 2026లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి అర్హత సాధించాడు. మహారా ష్ట్రలోని అమరావతిలో డిసెంబర్ 16 నుంచి 19 వరకు జరగనున్న జాతీయ స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్19 ఆర్చరీ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున యశ్వంత్ పాల్గొననున్నాడు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చాటుకుని జాతీయ పోటీలకు ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణమని స్పోర్ట్స్ ఇన్‌చార్జి కె. సునీల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా యశ్వంత్‌ను కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సీహెచ్. ప్రభాకర్ అభినందించారు. జాతీయ స్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి పతకం సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థి సాధించిన విజయంతో కళాశాలకు, సుల్తానాబాద్ ప్రాంతానికి గుర్తింపు లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని యశ్వంత్‌కు అభినందనలు తెలియజేస్తూ జాతీయ స్థాయి పోటీల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు.



కళాశాలల క్రీడల్లో తేజస్ విద్యార్థుల ప్రతిభ!

రాష్ట్రస్థాయి పోటీలకు పలువురు విద్యార్థుల ఎంపిక

కొత్తపల్లి ,ప్రభాతవార్త పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్.జి.ఎఫ్. అండర్19 జూనియర్ కళాశాలల ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో తేజస్ డిఫెన్స్ అకాడమీ , జూనియర్ కళాశాల విద్యార్థులు బాస్కెట్‌బాల్, సాఫ్ట్‌బాల్ విభాగాల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. బాస్కెట్‌బాల్‌లో రాష్ట్రస్థాయికి బాలికల విభాగంలో మణి చంద్రిక బాలుర విభాగంలో అక్షయ్, వర్షిత్ మాహి అక్షిత్ తేజ సాఫ్ట్ బాల్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు . రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను తేజస్ విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్. సతీష్ రావు డైరెక్టర్ మోనిక రావు , ప్రిన్సిపాల్ కిషన్ రెడ్డి అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ సతీష్ రావు మాట్లాడుతూ, విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. క్రీడలు క్రమశిక్షణ, సమయపాలన, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, జట్టుగా పనిచేసే నైపుణ్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. చదువులు, క్రీడలను సమతుల్యంగా కొనసాగిస్తూ తల్లిదండ్రులకు, కళాశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారికి శిక్షణ అందించిన బాస్కెట్ బాల్ కోచ్ జీవన్ ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు

రైతుల చెంతకే ధాన్యం కొనుగోలు కేంద్రాలు....

ఐదు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం.. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త: రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారు పండించిన ధాన్యాన్ని గ్రామాల్లోనే విక్రయించుకునేలా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. సుల్తానాబాద్ మండలంలోని ఐదు గ్రామాల్లో ఐకేపీ, సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు.మండలంలోని నారాయణరావుపల్లి, గొల్లపల్లి, సాంబయ్యపల్లి, దుబ్బపల్లి, ఐతరాజుపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన పంటకు సరైన మద్దతు ధర లభించేలా కొనుగోలు కేంద్రాలు దోహదపడతాయని పేర్కొన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణలో సంబంధిత అధికారులు, నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని



తెలిపారు. గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల రైతులకు రవాణా భారం తగ్గడంతో పాటు ధాన్యం విక్రయించు కోవడానికి సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



చతుర్వేద పరీక్షల్లో ఆత్మకూర్ విద్యార్థి ప్రతిభ

రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా రజత పతకం అందుకున్న మునుగోటి షణ్ముఖ శర్మ

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేద పాఠశాల విద్యార్థులు యాదగిరిగుట్టలోని తెలంగాణ ప్రాంతీయ చతుర్వేద పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జయపత్రికలు సాధించారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ పరీక్షలను శ్రీ జనార్దనానంద స్వామి సంస్మృతి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించగా, వేద పాఠశాలలో నాలుగు వేదాలను అభ్యసిస్తున్న విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఈ పరీక్షల్లో సామవేదం పూర్వభాగం (మూలాంతం) విభాగంలో వేద పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత సాధించారు. వీరిలో మెట్ పల్లి మండలం ఆత్మకూర్ గ్రామానికి చెందిన మునుగోటి షణ్ముఖ శర్మ ఉత్తమ శ్రేణిలో జయపత్రిక సాధించడంతో పాటు రజత పతకానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల చేతుల మీదుగా షణ్ముఖ శర్మ రజత పతకాన్ని అందుకు న్నారు. వేద విద్యలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందడం పట్ల షణ్ముఖ శర్మ తల్లిదండ్రులు మునుగోటి రవి శర్మ,సవంతి అలాగే ఆత్మకూర్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థిని అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

యాసంగిలో వరి సాగుకు దూరంగా ఉండండి

పెద్దపల్లి జిల్లా ఉద్యానవన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్
7 రకాల కూరగాయల విత్తనాలతో ఉచిత కిట్ల పంపిణీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: రానున్న యాసంగి 202627 సీజన్‌లో ఎల్‌నినో ప్రభావంతో వర్షాల కొరత ఏర్పడే పరిస్థితులు ఉన్నం దున రైతులు నీటిని ఆదా చేసే పంటల సాగును ఎంచుకోవాలని జిల్లా ఉద్యానవన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రైతులకు పంటల ప్రణాళికపై సూచనలు చేశారు. ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని యాసం గిలో వరి సాగు చేయకుండా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారిం చాలని, సాగునీటి ప్రాజెక్టుల నుంచి వ్యవసాయానికి నీరు అందుబాటులో ఉండకపోవచ్చని, తాగునీటి అవసరాలకే నీటిని విడుదల చేసే అవకాశం ఉందని తెలంగాణ ప్రభుత్వం కోరుతున్నట్లు వివరించారు. అందుబాటులో ఉన్న నీటిని బట్టి పంటలు వేసుకోవాలని, తక్కువ నీటితో సాగయ్యే కూరగాయల పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ దిశగా రైతులను ప్రోత్సహించేందుకు ఉద్యానవన శాఖ నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ (ఎన్ ఎస్ సీ) సహకారంతో ఉచిత విత్తన కిట్లను పంపిణీ చేయనుందని వెల్లడించారు. ప్రతి కిట్‌లో 7 రకాల కూరగాయల విత్తనాలు ఉంటాయని, 10 గుంటల విస్తీర్ణంలో సాగుకు అనుకూలంగా ఉంటాయని, ఒక్కో కిట్ ధర సుమారు రూ.1,000 అని పేర్కొన్నారు. ఈ పథకంపై ఆసక్తి ఉన్న రైతులు తమ పేర్లు, వివరాలను సంబంధిత మండల ఉద్యానవన అధికారులు లేదా ఉద్యానవన విస్తరణ అధికారులకు అందజేసి ఉచిత విత్తనాలను పొందాలని జిల్లా ఉద్యానవన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.



రోడ్డు ప్రమాదంలో మత్స్య కార్మికుడు మృతి..

ప్రభాతవార్త కొనరావుపేట



రోడ్డు ప్రమాదంలో మత్స్య కార్మికుడు మృతి చెందిన సంఘటన కొనరావుపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది మండల కేంద్రానికి చెందిన కూర జలంధర్(58) అనే కార్మికుడు బుధవారం చాపల విక్రయానికి వీర్నపల్లి మండల కేంద్రానికి వెళ్ళాడు అక్కడ నుండి తిరిగి వస్తుండగా కారు ఢీకొని గాయాలయ్యాయి వెంటనే ఆయనను హాస్పిటల్ కు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు మృతునికి భార్య వజ్రమ్మ ఇద్దరు కుమారులు ఉన్నారు మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మండల మత్స్య కార్మికుల సంఘం అధ్యక్షుడు కూర బాబు కోరారు

మర్రిపల్లిలో దొంగల కన్నం.. బంగారం, వెండి మాయం

!ఇంటి తాళం పగలగొట్టి 1.5 తులాల బంగారు గొలుసు, 7 వెండి మొలతాళ్ల అపహరణ

వేములవాడ రూరల్ ప్రభాత వార్త



వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళం పగలగొట్టి ఆభరణాలను అపహరించారు. గ్రామానికి చెందిన పాటి కళ్యాణి ఇంట్లో ఈ ఘటన చోటుచేసుకుంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వేములవాడ రూరల్ ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాటి కళ్యాణి తన అమ్మగారి ఇల్లైన నాగయ్యపల్లికి ఈ నెల 4వ తేదీన మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఇంటికి తాళం వేసి వెళ్లింది. అదే రోజు అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఆమె అత్త రమ ఫోన్ చేసి గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళం పగలగొట్టి లోపలికి ప్రవేశించినట్లు సమాచారం అందించింది.దీంతో వెంటనే ఇంటికి చేరుకున్న కళ్యాణి పరిశీలించగా, ఇంటి తాళంతో పాటు బీరువా తాళం కూడా పగలగొట్టి ఉన్నట్లు గుర్తించింది. బీరువాలో భద్రపరిచిన సుమారు 1.5 తులాల బంగారు గొలుసు, 7 వెండి మొలతాళ్లు అపహరణకు గురైనట్లు గుర్తించింది.బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, గుర్తుతెలియని వ్యక్తులను గుర్తించేందుకు దర్యాప్తు చేపట్టినట్లు వేములవాడ రూరల్ ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి వెల్లడించారు.

దాడి కేసులో ముగ్గురికి మూడేళ్ల జైలు శిక్ష.

.ప్రభాత వార్త కోనరావుపేట



దాడి కేసులో ముగ్గురు నిందితులకు సిరిసిల్ల మెజిస్ట్రేట్ గడ్డం మేఘన మూడేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ గురువారం తీర్పువెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారంకొనరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎగ్లాస్‌పూర్ గ్రామానికి చెందిన పిట్టల రాములు, పిట్టల చంద్ర మోళి, పిట్టల తిరుపతిలు 2018 మే 23న అదే గ్రామానికి చెందిన ఫిర్యాదురాలి కుటుంబ సభ్యులపై భూ వివాదం నేపథ్యంలో దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ఫిర్యాదురాలి భర్త, మామ తీవ్రంగా గాయపడ్డారు. ఫిర్యాదురాలి దరఖాస్తు మేరకు కొనరావుపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు.కోర్టులో ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ సందీప్ వాదనలు వినిపించారు. నేరం రుజువు కావడంతో ముగ్గురు నిందితులకు ఒక్కొక్కరికి మూడేళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.ఈ కేసులో ఇప్పటి కోనరావుపేట ఎస్సై .బి. రామ్‌మోహన్, కోర్టు మానిటరింగ్ ఎస్ఐ కె. శ్రవణ్ , కోర్ట్ కానిస్టేబుల్ భాస్కర్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టడంలో సహకరించారు.

బూరుగుపల్లి గ్రామస్తులకు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం లోని బూరుగు పల్లి గ్రామస్తులు పలువురికి కళ్యాణ లక్ష్మి చెక్కులను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందజేశారు. సందర్భంగా బూరుగుపల్లి గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలుపుల ప్రవీణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారు నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపసర్పంచ్ కల్లేపల్లి చంద్రయ్య నాయకులు అతికం చంద్రయ్య గౌడ్, నాగార్జున, మల్లయ్య, సుధాకర్ తదితర నేతలు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వ్యక్తికి పోలీసుల ఆపన్నహస్తం..

వేములవాడ ప్రభాతవార్త:

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ సమీపంలో శివ అనే వ్యక్తి ఫిట్స్ వచ్చి రోడ్డుపై కుప్పకూలిపోవడంతో అక్కడే విధుల్లో ఉన్న కానిస్టేబుళ్లు సల్మాన్, షకీల్, పంతులు నాయక్, నరేందర్, సతీష్ కుమార్, రాజ్‌కుమార్ వెంటనే స్పందించారు. బాధితుడికి ప్రథమ చికిత్స అందించి సపర్యలు చేయడంతో కొద్దిసేపటికి స్పృహలోకి వచ్చాడు. ఆపదలో ఉన్న వ్యక్తికి తక్షణ సహాయం అందించి మానవత్వం చాటుకున్న పోలీసులను స్థానికులు అభినందించారు.

నూతన పాలకవర్గాలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలి

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

.ప్రభాత వార్త కోనరావుపేట



రైతుల సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధికి నూతన పాలకవర్గాలు కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.గురువారం కోనరావుపేట మండలంలో పర్యటించిన ఆయన కొలనూరులో రూ.20 లక్షలతో నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనానికి, రూ.10 లక్షలతో నిర్మించిన మహిళా సమాఖ్య భవనానికి =ప్రారంభోత్సవం చేశారు.అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదికలో 25 మంది లబ్ధిదారులకు కల్యాణలక్షి ్మ చెక్కులు పంపిణీ చేసి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన పాలకవర్గ అభినందన సభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందేలా చూడాలని, ధాన్యం కొనుగోళ్ల మద్దతు ధరకు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం రైతు సంక్షేమం, విద్య, సాగునీరు, గ్రామీణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించడంలో నూతన పాలకవర్గాలు బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్లు చేపూరి గంగాధర్, బొమ్మన భాస్కరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు షేక్ ఫిరోజ్ ఫాష, గొట్టె రుక్మిణి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బోయిన దేవరాజు, పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం, ఫ్యాక్స్ డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సర్పంచులు, ఉప సర్పంచ్లు, సీఈఓ కేశవులు, సిబ్బంది, గ్రామస్తులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

విదేశీ ఉద్యోగాల వల.. మోసగాడు అరెస్ట్

ముగ్గురి నుంచి రూ.16.93 లక్షలు వసూలు చేసి మోసం

. మూడు కేసుల్లో రిమాండ్‌కు తరలింపు

ఉపాధి ఆశ చూపి అమాయకులను మోసం చేస్తే కఠిన చర్యలు: సీఐ శ్రీనివాస్



వేములవాడ రూరల్ ప్రభాత వార్త

విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి అమాయకులను మోసం చేసిన నిందితుడిని వేములవాడ రూరల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ విషయాన్ని వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ వెల్లడించారు.వివరాల్లోకి వెళితే.. కామారెడ్డి జిల్లా డిచ్‌పల్లి మండలం యానాంపల్లి గ్రామానికి చెందిన వోస గంగాధర్ అలియాస్ పడాల రితీష్ (55) గతంలో జీవనోపాధి కోసం ఫిజీ దేశానికి వెళ్లి అక్కడి హోటల్‌లో చెఫ్‌గా పనిచేశాడు. అనంతరం స్వదేశానికి తిరిగి వచ్చి, విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి డబ్బులు వసూలు చేస్తూ మోసాలకు పాల్పడుతున్నాడు.ఈ క్రమంలో వేములవాడ రూరల్ మండలం ఫాజిల్‌నగర్ గ్రామానికి చెందిన ముగ్గురికి విదేశాల్లో మంచి ఉద్యోగాలు, అధిక వేతనాలు ఇప్పిస్తానని ఆశ చూపి వారి నుంచి మొత్తం రూ.16,93,000 వసూలు చేసి మోసం చేశాడు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు మూడు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.నిందితుడిపై గతంలో కరీంనగర్ జిల్లా కొత్తపల్లి, మెదక్ జిల్లా రామాయంపేట, నిజామాబాద్ పోలీస్ స్టేషన్ల పరిధిలోనూ గల్ఫ్ మోసం కేసులు నమోదయ్యాయని, ఆయా కేసుల్లో గతంలో జైలుకు వెళ్లి వచ్చినట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ.. విదేశాలకు ఉద్యోగాల కోసం వెళ్లేవారు ప్రభుత్వ అనుమతి పొందిన ఏజెంట్ల ద్వారానే వెళ్లాలని సూచించారు. అధిక జీతాలు, మంచి ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు చేసే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. నిరుద్యోగులను మోసం చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించడం మనోహర్ రెడ్డి

చందుర్తి: ప్రభాతవార్త



చందుర్తి మండలం మల్యాల గ్రామ మాజీ ఉపసర్పంచ్ నేదూరి అభిలాష్ తండ్రి నేదూరి ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి గురువారం పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. మనోహర్ రెడ్డి వెంట సర్పంచ్ మాందాల శారదా అబ్రహం, మాజీ సర్పంచ్ గట్టు లక్షి ్మనారాయణ, ఉపసర్పంచ్ అనపర్తి నరేష్, రామన్నపేట మాజీ సర్పంచ్ దమ్ము అంజయ్య నాయకులు గుడిసె సదానందం, గొగ్రె ఆనందం ,బొడిగె అనిల్ గౌడ్ తదితరులు ఉన్నారు.

పర్లపల్లిలో రైతులకు వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలంపర్లపల్లి గ్రామంలోని రైతు వేదికలో గురువారం కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆత్మ సంస్థ ద్వారా ఖిఖేతీ బచావో అభియాన్ఖి కార్యక్రమంలో భాగంగా గ్రామ రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు వివిధ పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా నీటి వినియోగాన్ని తగ్గిస్తూ వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించుకోవాలని సూచించారు.తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా వేరుశనగ విత్తనాలను బైబ్యాక్ అగ్రిమెంట్ పద్ధతిలో రైతుల నుంచి తిరిగి కొనుగోలు చేసే అవకాశం ఉందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అలాగే భూసారాన్ని కాపాడుకోవడం ప్రతి రైతు బాధ్యత అని, ఎట్టి పరిస్థితుల్లోనూ వరి పంట కోత అనంతరం మిగిలే గడ్డిని, పంట అవశేషాలను తగులబెట్టకూడదని స్పష్టం చేశారు. కేంద్రీయ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిస్తూ, నేల ఆరోగ్యాన్ని కాపాడే విధానాలను పాటించాలని రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంపత్ రెడ్డి, వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీధర్, కేవీకే శాస్త్రవేత్త వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి సురేందర్, వ్యవసాయ విస్తరణ అధికారి రవి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

పేకాట ఆడుతున్న ఐదుగురి పట్టివేత

చిగురుమామిడి, ప్రభాత వార్త

:చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలోని పేకాట స్థావరంపై గురువారం పోలీసులు దాడి నిర్వహించి, మూడు ముక్కలాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పట్టుకొని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై బి జగదీశ్వర్ తెలిపారు.అదుపులోకి తీసుకున్న వారిలో మొగురం శ్రీనివాస్,మాచమల్ల నాగరాజు,మాచమల్ల శ్రీనివాస్,మాచమల్ల రాజు,మాచమల్ల రవి లు ఉన్నారు.ఈ దాడిలో వారి వద్ద నుండి నగదు 3,020 రూపాయలు అయిదు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనకు సంబంధించి క్రైమ్ నంబర్ 208/2026గా తెలంగాణ గేమింగ్ యాక్ట్‌లోని సెక్షన్లు 3, 4 కింద కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.చట్టవిరుద్ధమైన జూదం, పేకాట వంటి కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని చిగురుమామిడి పోలీసులు హెచ్చరిస్తున్నారు.

వంజరి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ



మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:

వంజరి కులానికి చెందిన విద్యార్థుల విద్యాభివృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో వంజరి కుల సభ్యుల పిల్లలకు నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వంజరి సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మెల శంకర్ విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేశారు.విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, విద్య ద్వారానే మంచి భవిష్యత్తును నిర్మించుకోవచ్చని ఈ సందర్భంగా సూచించారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వంజరి కుల సభ్యులు పాపన్న రాజేందర్, అమందు రాజేందర్, అమందు రమేష్, అమందు బాలరాజు, నల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆశీరెడ్డిపల్లి గ్రామంలో ఎల్ ని నో ప్రభావం పై అవగాహన కార్యక్రమం పాల్గొన్న

వ్యవసాయ అధికారి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్



చందుర్తి: ప్రభాతవార్త

చందుర్తి మండలం ఆశీరెడ్డిపల్లి గ్రామం లో ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో యాసంగి సాగుపై రైతులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి దుర్గరాజు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేశం మాట్లాడుతూ నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని అధిక నీటి అవసరమున్న పంటల సాగుపై పునరాలోచించాలని, పరిస్థితులకు అనుగుణంగా పప్పుధాన్యాలు, నూనెగింజలు, స్వల్పకాలిక పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. నీటి వనరులు పరిమితంగా ఉన్న ప్రాంతాల్లో క్రాప్ హాలిడే అంశాన్ని పరిశీలించాలని, అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని రైతులకు తెలిపారు.వరి లో పంట అవశేషాలని కాల్చవద్దని, వాటిని భూమిలోనే కలియదున్నడం ద్వారా సేంద్రియ కార్బనం పెరుగుతుందని తెలిపారు.వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పంట సాగు చేసి లాభాలు పొందాలని సూచించారుఈ కార్యక్రమంలో సర్పంచ్ బొజ్జ మల్లేశం ఎంపీడీఓ రాధ. సింగిల్ విండో డైరెక్టర్ మహేందర్.ఉప సర్పంచ్ మహేందర్.వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్ , పంచాయితీ కార్యదర్శి మహేష్.వివిధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.